ప్రజాశక్తి

ఆదివారం 16 నవంబర్ 2025 8 పేజీలు





ప్రకాశం బాపట్ల

కార్మికులు సంఘటితం కావాలి



బహిరంగ సభలో అభివాదం చేస్తున్న నాయకులు

- ప్రజాపక్షం వహించే వ్యక్తులనే చట్టసభలకు పంపాలి
- సమరశీల పోరాటాలతోనే సమస్యల పరిష్కారం..
- బహిరంగ సభలో వక్తలు
- 'మున్సిపల్ వర్కర్స్' రాష్ట్ర మహాసభలు ప్రారంభం

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఈ ముఖ్యమంత్రి నచ్చకుంటే ఆ ముఖ్యమంత్రి, ఆ ముఖ్యమంత్రి నచ్చకుంటే ఈ ముఖ్యమంత్రికి ఓటు వేసే పద్ధతిని మార్చుకొని.. ప్రజా పక్షం వహించే వ్యక్తులను చట్టసభలకు పంపించాలని ఆ దిశగా కార్మికులు సంఘటితం కావాలని వక్తలు పిలుపునిచ్చారు. సమరశీల పోరాటం ద్వారానే సమస్యల పరిష్కారం దొరుకుతుందన్నారు. శనివారం నాడు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) 15వ రాష్ట్ర మహాసభల సందర్భంగా ఒంగోలులోని కొత్త మార్కెట్ సెంటర్ వద్ద జరిగిన బహిరంగ సభలో పలువురు నేతలు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి ముఖ్యఅతిథిగా మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడిదారీ వర్గాల ప్రయోజనం కోసం చట్ట సభల్లో కృషి చేస్తున్నాయి తప్ప ఏ ప్రభుత్వం కూడా కార్మికులు, ఉద్యోగులు, కర్షకుల ప్రయోజనాలు గురించి చర్చ చేసే పరిస్థితి లేదని తీవ్రంగా మండిపడ్డారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగులను, కార్మికులను రెగ్యులర్ చేయాలని, సెలవులు, పనిచేసే చోట సౌకర్యాలు, భద్రత పనిముట్లు, ▶ 2లో



ఒంగోలులో మున్సిపల్ కార్మికుల భారీ ప్రదర్శన

మార్కాపురం జిల్లా ఏర్పాటులో జాప్యం చేస్తే మరో ఉద్యమం



అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న నాయకులు

- సిఎం పర్యటనలో 'జిల్లా' ఊసెత్తకపోవడం అన్యాయం
- 24న సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి
- సమావేశంలో ప్రజాసంఘాలు, అఖిలపక్ష నేతలు

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం జిల్లా ఏర్పాటులో జాప్యం చేస్తే మరో ఉద్యమం తప్పదని ప్రజాసంఘాల నేతలు, అఖిలపక్ష నేతలు హెచ్చరించారు. మార్కాపురం జిల్లా ఏర్పాటు విషయంలో మోసం జరుగుతోందని గ్రహించిన కాంగ్రెస్, వామపక్ష పార్టీలతో పాటు వివిధ ప్రజాసంఘాలు, మార్కాపురం జిల్లా సాధన సమితి మరో ఉద్యమానికి సన్నాహక సమావేశం జరిగింది. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో సిఐటియు జిల్లా కార్యదర్శి డికెఎం రఫి అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష ▶ 2లో

నేడు బాపట్లకు గవర్నర్ రాక

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఒక రోజు పర్యటనలో భాగంగా రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆదివారం బాపట్లకు రానున్నట్లు కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. శనివారం స్థానిక జిల్లా కలెక్టరేట్‌లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఆదివారం జిల్లాలో రాష్ట్ర గవర్నర్ పర్యటనకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ ఆదివారం ఉదయం 10 గంటలకు రాజ్ భవన్ నుండి బయలుదేరి ఉదయం 11.45 గంటలకు గోల్డెన్ శాండ్ సూర్యలంక బీచ్‌కు చేరుకొని.. విశ్రాంతి తీసుకుంటారన్నారు. అనంతరం రాత్రి 7 .55 గంటలకు శ్రీ భ్రమర అజంతా సూర్యలంక బీచ్ నుండి బయలుదేరి రాత్రి 10కి రాజ్ భవన్ చేరుకుంటారని తెలిపారు.

సమగ్ర ప్రణాళికతో విపత్తును ఎదుర్కోవచ్చు..

- కలెక్టర్ రాజాబాబు
- సమర్థవంతంగా పనిచేసిన అధికారులకు ప్రశంసాపత్రాలు అందజేత



జేసీ గోపాలకృష్ణకు ప్రశంసాపత్రం అందజేస్తున్న కలెక్టర్, ఎస్పీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సమగ్ర ప్రణాళిక, సమన్వయం, సమర్థ పర్యవేక్షణతో ఎలాంటి విపత్తునైనా ఎదుర్కోవచ్చని కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. మొంథా తుపాను సమయంలో జిల్లా యంత్రాంగం స్పందించిన తీరే ఇందుకు నిదర్శనమని చెప్పారు. తుపాను సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందీ కలగకుండా చురుకుగా వ్యవహరించిన అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాల ప్రదానోత్సవం ఒంగోలు రిమ్స్ ఆసుపత్రి ఆడిటోరియంలో శనివారం జరిగింది. కలెక్టర్‌తో పాటు ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, సంయుక్త కలెక్టర్ .ఆర్.గోపాలకృష్ణ కార్యక్రమంలో పాల్గొని విపత్తుల సమయంలో ఎదురైన పరిస్థితులను, అనుభవాలను పంచుకున్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ తుపాను సమయంలో ప్రభుత్వ ఉద్యోగులందరూ పూర్తిస్థాయి సామర్థ్యం మేరకు పనిచేయటం వల్ల జిల్లాలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని తెలిపారు. 'ప్రజల నుంచి ప్రశంసలు పొందడంతో పాటు మీ బిడ్డలకు కూడా స్ఫూర్తిగా నిలిచారని, ఇదే స్ఫూర్తిని ఇకముందు విధుల నిర్వహణలో చూపి ఇతరులకు మార్గదర్శకంగా ▶ 2లో

కార్మికులు సంఘటితం కావాలి..

(మొదటిపేజీ తరువాయి)

పని గంటల అమలు, కార్మికుల సంక్షేమం కోసం శాసనమండలి పిడిఎఫ్ పట్టుబడుతుంటే.. కూటమిలోని బిజెపి, టీడీపీ, జనసేనతో పాటు ప్రతిపక్షం వైసీపీ కూడా కార్పొరేట్ దిగ్గజం ఇన్ఫోసిస్ నారాయణమూర్తి ప్రతిపాదించిన 10 గంటలు అవసరం అనుకుంటే.. 13 గంటలకు బిల్లు అమోదించుకున్నారని దునుమాడారు. సిఐటియు రాష్ట్ర ప్రధానకార్యదర్శి సిహెచ్ నరసింగరావు మాట్లాడుతూ రాష్ట్రంలో కార్పొరేట్ కంపెనీలకు చంద్రబాబు నాయుడు ఎర్ర తివాచీ పరిచి సంపదను దోచిపెడుతునట్లు దుయ్యబట్టారు. సిఐఐ సమ్మిట్ లో రూ.11.92 లక్షల కోట్లు పెట్టుబడుల ఒప్పందం జరిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటన, గతంలో ముఖ్యమంత్రిగా ఇదే తరహా పెట్టుబడులు వచ్చినట్లుగా ప్రకటించిన వైనాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కష్టజీవుల ప్రయోజనం కాపాడే కేరళ తరహా పాలన కోసం కార్మిక, కర్షక సమరశీల పోరాటం నిర్మించాలని పిలుపునిచ్చారు.

మున్సిపల్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కార్మికుల జీవితాలను పణంగా పెట్టి సంపదను కార్పొరేట్లకు దోచిపెట్టడంలో మోడీ ప్రభుత్వం, కూటమి ప్రభుత్వం పోటీ పడుతున్నట్లు ధ్వజమెత్తారు. బంగారు కుటుంబాల పేరుతో పేదలను దత్తత తీసుకునే పి4 ప్రక్రియతో ప్రజలను దగా చేస్తున్నట్లు దుయ్యబట్టారు. కార్మికుల కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని, పిఎఫ్, ఇఎస్ఐ, వంటి సమస్యలు పరిష్కరించాలని ఆందోళన చేస్తుంటే 2047 నాటికి జీవితాలు మారుస్తానని ప్రకటించడం దగా చేయడమేనన్నారు. సంఘ రాష్ట్ర అధ్యక్షులు కె నాగభూషణం అధ్యక్షతన జరిగిన ఈ సభలో మున్సిపల్ ఫెడరేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యం రమేష్ మాట్లాడారు. కాగా సభలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాసులు, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ పికల్పన,సంఘ ఉపాధ్యక్షులు కె సామ్రాజ్యం, టి నూకరాజు, పి వెంకటరెడ్డి, ఎన్ వై నాయుడు, కార్యదర్సులు వరికూటి రాజు, బి ముత్యాలరావు, కె పెంచలనరసయ్య, ఎస్ జ్యోతి బసు, సిఐటియు ఒంగోలు నగర కన్వీనర్ టి మహేష్, మున్సిపల్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

వర్క్ ఇన్‌స్పెక్టర్ బొర్రా శేఖర్‌కు పురస్కారం

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

రాచర్ల మండలం నీటిపారుదల శాఖ వర్క్ ఇన్‌స్పెక్టర్ బొర్రా శేఖర్‌ను శనివారం జిల్లా కలెక్టర్ రాజబాబు ఉత్తమ సేవా పత్రం అందజేశారు. మొంథాతుపాను సమయంలో ఉత్తమ సేవలందించిన అధికారులకుఒంగోలులో సన్మానం జరిగింది.

రాచర్ల హైస్కూల్‌లో పుస్తక ప్రదర్శన

ప్రజాశక్తి-రాచర్ల

రాచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ప్రధానోపాధ్యాయులు బిఎల్ రామ్‌నాయక్ అధ్యక్షతన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ఎంపిడిఓ ఎస్ వెంకట రామిరెడ్డి, ఎంఈఓ వి గిరిధర్‌శర్మ పాల్గొని ప్రదర్శనలో ఏర్పాటు చేసిన పుస్తకాలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయంలో పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవడం వలన విజ్ఞానం, మేధాశక్తి, పుస్తక పఠనం పెంపొందించుకోగలరని తెలిపారు. గ్రంథాలయంలో దిన, వార, పక్ష, మాస పత్రికలతో పాటు చిన్న పిల్లల కథలు, బొమ్మల కథలు, సైన్స్, నవలు, కరెంట్ అఫైర్స్, విజ్ఞానం, దైవాంశిక, గ్రూప్స్, రైల్వే, వివిధ పోటీ పరీక్షల ప్రాక్టీసు పేపర్స్ పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులకు తెలిపారు. అనంతరం అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి గ్రంథాలయ వారోత్సవాలు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డి ఐ వెంకటేశ్వర్లు, పంచాయతీ సెక్రటరీ వెంకటేష్ నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు చంద్రశేఖర్, రవి ప్రసాద్, రమణారెడ్డి, పిడి శివారెడ్డి, విద్యార్థులు, గ్రంథపాలకులు కె శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

సమగ్ర ప్రణాళికతో విపత్తును ఎదుర్కోవచ్చు..

(మొదటిపేజీ తరువాయి)

నిలవాలని పిలుపునిచ్చారు. ఎస్పీవి హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ పోలీసు, రెవెన్యూ విభాగాల మధ్య మంచి సమన్వయం ఉండటంతో క్షేత్రస్థాయి ఉద్యోగులు సకాలంలో స్పందించి పరిస్థితిని త్వరగా చక్కదిద్దినట్లు చెప్పారు. కొండపిలో ఎస్సై చురుకుగా వ్యవహరించి 121 మంది పొగాకు కూలీలను ఎస్.డీ.ఆర్.ఎఫ్. బందం సహాయంతో సురక్షితంగా తరలించడాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. విపత్తుల సమయంలో అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయటం సంతోషకరమన్నారు. సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకష్ణ మాట్లాడుతూ విపత్తులు, ఎన్నికల నిర్వహణ సమయంలో స్పందించిన తీరే ప్రభుత్వ యంత్రాంగ సామర్థ్యానికి నిదర్శనంగా ఉంటుందన్నారు. తాజాగా తుఫాను సమయంలో జిల్లా యంత్రాంగ శక్తి సామర్థ్యాలు నిరూపితమయ్యాయన్నారు. దీనిని ఒక అనుభవంగా తీసుకుని ప్రజలకు ఉత్తమ సేవలు అందించేలా మరింత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. డిఆర్ఓ బి.చిన ఓబులేసు మాట్లాడుతూ కలెక్టర్, ఎస్పీ, సంయుక్త కలెక్టర్ పరిస్థితిని నిశితంగా నిరంతరం గమనిస్తూ ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేయటంతో ప్రజలకు సేవలు, బాధితులకు పరిహారం అందించడంలో ఎవరి నుంచీ ఎలాంటి విమర్శలు రాలేదన్నారు. అనంతరం జెసి, డి.ఆర్.ఓ, ఆర్డీవోలతో పాటు జిల్లా, డివిజన్, మండల, గ్రామస్థాయిలో విశిష్ట సేవలు అందించిన అధికారులకు, సిబ్బందిని కలెక్టర్, ఎస్పీ సన్మానించి ప్రశంసాపత్రాలు అందించారు. పలువురు జిల్లాస్థాయి అధికారులు, తహశీల్దార్లు కూడా తమ అనుభవాలను పంచుకున్నారు. కార్యక్రమంలో చిన్నారులు చేసిన నత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

జాప్యం చేస్తే మరో ఉద్యమం

(మొదటిపేజీ తరువాయి)

సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడారు. మార్కాపురం జిల్లాగా తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

మార్కాపురం జిల్లా సాధన సమితి కన్వీనర్ షేక్ సైదా మాట్లాడుతూ సిఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్‌లు ఎన్నికల సమయంలో మార్కాపురం జిల్లా చేస్తామని గట్టి హామీ ఇచ్చారన్నారు. ఆ హామీని ఇక్కడి ప్రజలు నమ్మి బ్రహ్మరథం పట్టారన్నారు. కానీ హామీ అమలుకు నోచుకోలేదన్నారు. పశ్చిమ ప్రాంతం మరో సారి అన్యాయానికి గురయ్యే ప్రమాదం ఏర్పడిందన్నారు. గతంలో 65 రోజుల పాటు మార్కాపురం జిల్లా కోసం చేపట్టిన ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించిన కూటమి నాయకులు తక్షణమే ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యమంలోకి రాని పక్షంలో మార్కాపురం జిల్లాగా సాధించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలన్నారు. మార్కాపురం జిల్లా సాధన సమితి కో కన్వీనర్ అందె నాసరయ్య మాట్లాడుతూ మార్కాపురం నూతన జిల్లా ఏర్పాటుకు సానుకూలత ఉన్నప్పటికీ మంత్రివర్గ ఉప సంఘం చేసిన నిర్ణయాలను ఈ నెలలో జరిగిన క్యాబినెట్‌లో ఆమోదించకపోవడంతో పాటు నాన్చుడు ధోరణిలో సిఎం చంద్రబాబు ఉన్నారన్నారు. ఇటీవల చంద్రబాబు కనిగిరి పర్యటనలో కూడా మార్కాపురం జిల్లా ఊసెత్తకపోవడం అన్యాయమన్నారు. దీన్నిబట్టి చూస్తే జిల్లా చేస్తారా.. లేదా.? అనేది అనుమానంగా ఉందన్నారు. మార్కాపురం జిల్లా సాధన సమితి నాయకులు దగ్గుబాటి సోమయ్య, వి.సుదర్శన్, షేక్ రజాక్, షేక్ ఖాశిమ్ తదితరులు మాట్లాడారు. వచ్చే క్యాబినెట్ సమావేశంలో జిల్లాను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించకపోతే ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తామని హెచ్చరించారు. జిల్లాలోని ప్రజాప్రతినిధుల ఇళ్లను సైతం ముట్టడించటానికి వెనుకాడబోమన్నారు. ప్రభుత్వం ఒత్తిడి తీసుకొచ్చి మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేస్తూ ప్రకటన చేయిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ నెల 24న సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో షేక్ ఇమ్రాన్, గుమ్మా బాలనాగయ్య, పి.రూబేన్, గాలి వెంకటరామిరెడ్డి, షేక్ మహబూబ్‌వలీ, వివిధ రాజకీయ పార్టీల నాయకులతో పాటు కార్మిక, కర్షక, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల సంఘం ఎన్నిక

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్: గిద్దలూరు వినియోగదారుల సంఘం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షుడిగా వి వీరారెడ్డి, ఉపాధ్యక్షులుగా లియాఖత్ అలీ, కొండయ్య, ప్రధాన కార్యదర్శిగా టి వెంకటేశ్వరరావు, సంయుక్త కార్యదర్శులుగా డి వెంకటేశ్వర్లు, పి రమేష్‌రెడ్డి, ట్రెజరర్‌గా జివిఎం గుప్తా, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఎం వెంకటస్వామి, పి కాశిరెడ్డి ఎన్నికయ్యారు.

దావా సమను
(C.P.C. Order 5 Rule 1 & 5)
మహారాజశ్రీ
మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 22/2024
Pandanaboina Ranganayakulu.... Plaintiff
Vs
Aitha Kishore Babu .... Defendant
To :-
Aitha Kishore Babu,
S/o.Venkatarathnam,
aged about 53 years, Hindu,
Teacher in M.P.U.P. School,
Mallapuram Village, Besthavaripeta
Mandal, Prakasam District.
Resident of Near Old P.D.C.C. Bank,
Bus stand, Besthavaripeta Village and
Mandal, Prakasam District.

పై నెంబరు దావాలోని, వాది దావా పరిహారం నిమిత్తం అనగా వాది వద్ద నీవు 14-02-2021వ తేదీన రూ.3,00,000/-లు,17-02-2021వ తేదీన రూ.2,00,000/-లు,21-07-2021వతేదీన రూ.1,70,000/-లు,25-07-2021వతేదీన రూ.5,50,000/-లు, మరియు 25-12- 2021వ తేదీన రూ. 6,00,000/-లు, నగదు తీసుకుని బాకీ పడి వాది పేర 5 ప్రామిసరీ నోట్లు స్వహస్తముతో వ్రాసిఇచ్చి బాకీ చెల్లించనందున పై కోర్టులో నీ పైన దావా దాఖలు చేసియున్నాడు. ఇందు విషయమైన నీకు పలుమార్లు దావా సమన్లు పంపగా అవి నీకు ముట్టని కారణం చేత ఈ దినపత్రిక దావా సమను ద్వారా నీకు తెలియ జేయునది ఏమనగా 18-11-2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో నీవు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసుకొనవలసినది. లేని యెడల నీ పరోక్షమందు దావాను విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా: 18-11-2025

K. Narendra Nath,
Advocate for Plaintiff,
Markapur, Prakasam District.

బహిరంగ ప్రకటన

నా క్లైంట్ అయిన గెల్లా ప్రభుదాస్ తండ్రి లేటు కోటేశ్వరరావు, చిన్నకొత్తపల్లి గ్రామము, అద్దంకి మండలం, బాపట్ల జిల్లాకు చెందిన వాడై ఉన్నారు. ఇతను సుమారుగా 2010 సంవత్సరంలో బెంగళూరుకు బెల్దార్ (భవన నిర్మాణ కార్మికుని గా) పనులకు వెళ్లి తప్పిపోయి నాడు. కానీ గత ఆరు నెలల క్రితం అదే గ్రామానికి చెందిన వేరే వారు బెంగళూరుకు భవన నిర్మాణ పనులు చేయుట నిమిత్తం వెళ్ళగా వాళ్లకు అతను కనిపించగా అతనిని గుర్తుపట్టి ఇంటికి (చిన కొత్తపల్లి గ్రామంనకు) తీసుకువచ్చారు. ఇతను ఇప్పుడు వారి కుటుంబ సభ్యులతో కలిసి ఉంటున్నాడు. ఇతని యొక్క ఆధార్ నెంబర్ 2405 5888 8982 సెల్ నెంబర్ 86 39 34 37 35 పి.పి. నెంబర్. ఇతర వివరాల కొరకు సంప్రదించగలరు.

పి.ఎస్.రావు, అడ్వకేట్,
చిలకలూరిపేట, పల్నాడు జిల్లా
సెల్ నం. 9848305808

మహారాజశ్రీ
మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.ఎ. 200/2025
ఇన్
ఇ.పి. 87/2019
ఇన్
ఓ.ఎస్. 70/2018

1) యక్కలి తిమ్మయ్య,
2.శీలము వెంకటరెడ్డి .... పీటీషనర్లు
వర్సెస్
1. మిరియాల నాగరాజు,
2. తిరువీధి చిన్న వెంకటేశ్వర్లు ..... రెస్పాండెంట్స్

ఆర్-2,
తిరువీధి చిన్న వెంకటేశ్వర్లు, తండ్రి: సత్యనారాయణ,
డోర్ నెం: 7/32, పై అంతస్తు,
గాంధీ బజారు, మార్కాపురం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు క్లయిమ్ పిటీషన్ నందు మీకు కోర్టు వారు రిజిష్టర్ పోస్టు ద్వారా నోటీసు జారీ చేయగా మీరు తీసుకొనక రిటన్ వచ్చినది. శ్రీ కోర్టు వారు మీ నోటీసు నిమిత్తం 26-11-2025వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున ఆరోజు ఉదయం 10:30 గంటలకు నీవు స్వయముగా లేదా వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున పై క్లయిమ్ పిటీషన్‌ను తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 26-11-2025
మార్కాపురం

పోతిరెడ్డి బాలరంగారెడ్డి,
క్లయిమ్ పిటీషనర్ తరపు అడ్వకేట్
సెల్: **9440250869.**

వ్యక్తిగత పరిశుభ్రతను అలవర్చుకోవాలి



మాట్లాడుతున ఎన్ఐఆర్డి పర్యవేక్షకులు ప్రసాద్

ప్రజాశక్తి-మద్దిపాడు

ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను అలవర్చుకోవాలని ఎన్ఐఆర్డి పర్యవేక్షకులు ప్రసాద్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో క్లీన్ అండ్ గ్రీన్ పై శిక్షణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలోని ప్రజలందరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. న్యూట్రిషన్ ఫుడ్‌తో పాటు, ఆకుకూరలు కాయకూరలు ఆహారంగా తీసుకోవాలని పేర్కొన్నారు. బాల్యవివాహాలు జరగకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో జ్యోతి, వెలుగు ఎంపిఎం కాకుమాను సుబ్బారావు, సీసీలు వెంకట సుబ్బయ్య, మోహన్, అరుణ, వివోఏలు, ఎస్‌హెచ్‌జి సభ్యులు తదితరులు హాజరయ్యారు.

దర్శి : అధికారులు ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకొని గ్రామాల్లోయ పారిశుధ్య పనులు చేపట్టాలని కనిగిరి డిఎల్‌పిఒ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ కల్పన అధ్యక్షతన విఒఎలు మరియు క్లీనింగ్ అండ్ గ్రీన్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు నిర్వహించాలన్నారు. తొలుత వెంకటాచలం పల్లి, చందలూరు సచివాలయాలను తనిఖీ చేశారు. సిబ్బంది తక్కువగా ఉండటంతో కొంతమందికి షోకాజ్ నోటీలు జారీ చేసినట్లు ఎంపిడిఒ అజిత తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సుధాకర్, ఎపిఎం రజియా సుల్తాన్, టిఎ కోటేశ్వరరావు, విఒఎలు, క్లీన్ అండ్ గ్రీన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

జరుగుమల్లి : గ్రామాల్లో పరిశుభ్రత పాటించాలని డిప్యూటీ ఎంపిడిఎ కామేశ్వరరావు విఎఒలకు సూచించారు. మండల పరిషత్ కార్యాలయం లో విఎఒలు, డ్వాక్రా సంఘాల సభ్యులకు శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కామేశ్వరరావు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. ప్లాస్టిక్ నియోగాన్ని తగ్గించేందుకు అందరూ కలిసికట్టుగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎంవి. రమణమూర్తి, విఎఒలు పాల్గొన్నారు.

పొగాకు బేళ్ల తిరస్కరణ

ప్రజాశక్తి-కొండపి

కొండపి పొగాకు వేలం కేంద్రంలో శనివారం 274 పొగాకు బేళ్లు తిరస్కరణకు గురైనట్లు వేలం నిర్వహణ అధికారి సునీల్ కుమార్ తెలిపారు. క్లస్టర్ పరిధిలోని కట్టవారిపాలెం, నర్సింగోలు గ్రామాలకు చెందిన రైతులు 1,053 బేళ్లను అమ్మకానికి తెచ్చారు.అందులో 779 బేళ్లు అమ్ముడు పోయాయి. వివిధ కారణాలతో 274 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు గరిష్ట ధర రూ. 330, కనిష్ట ధర రూ.50, సరాసరి ధర 148.25 పలికింది

టంగుటూరు : టంగుటూరు పొగకు వేలం కేంద్రానికి పంగులూరివారిపాలెం, గొర్లమిట్ట, జమ్ములపాలెం, మట్టిపాడు గ్రామాలకు చెందిన రైతులు 922 పొగాకు బేళ్లను అమ్మకానికి తెచ్చారు. అందులో 722 బేళ్లు అమ్ముడు పోయాయి. వివిధ కారణాలతో 200 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ.330, అత్యల్ప ధర రూ.60, సరాసరి ధర రూ.200-85 పైసలు పలికింది. పొగాకు వేలం లో 16 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

గ్రామస్తుల హర్షం

ప్రజాశక్తి-కొండపి

కొండపి మండలంలోని గోగినేనివారిపాలెం గ్రామానికి ఆర్‌టిసి బస్సు సర్వీసును పునరుద్ధరించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.. అందుకు సహకరించిన ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డికి, మంత్రి స్వామి, రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఆర్‌టిసి రీజినల్ మేనేజర్‌కు కృతజ్ఞతులు తెలిపారు. కొండపి - టంగుటూరు ఆర్‌అండ్‌బి రోడ్డు నుంచి దాదాపు రెండున్నర కిలోమీటర్లు దూరంలో గోగినేనివారిపాలెం ఉంది. గ్రామానికి ఎలాంటి బస్సు సౌకర్యం లేదు. దీంతో ప్రజలు, విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. దీంతో గ్రామ టిడిపి నాయకులు బొద్దులూరు నరసింహం సమస్యను గతంలో ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రజా ప్రతినిధులు ఆర్‌టిసి అధికారులతో సంప్రదించి బస్సు గోగినేనివారిపాలెంకు ప్రతి రోజూ రెండు పర్యాయాలు వచ్చే విధంగా ఏర్పాటు చేశారు. బస్సు సర్వీసు పునరుద్ధరణకు కృషి చేసిన ప్రజాప్రతినిధులు, అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

వేగంగా రహదారుల నిర్మాణం

ప్రజాశక్తి-కొండపి

మండలంలో ఆర్‌అండ్ బి సిసి రోడ్డు పనులు వేగవంతంగా జరుగుతున్నట్లు ఆర్‌అండ్‌బి ఎఒ దీప్తి తెలిపారు. నెన్నూరుపాడు గ్రామం నుంచి కాలనీ వరకూ 600 మీటర్లు, గురప్రడియా గ్రామం నుంచి చివరి వరకూ 500 మీటర్లు, మూగచింతల గ్రామం మొదటి నుంచి చివరకూ 400 మీటర్లు పొడవునా ఆర్‌అండ్‌బి రోడ్డును సిసి రోడ్డుగా నిర్మిస్తున్నట్లు ఆమె తెలిపారు. మూడు గ్రామాల్లో మొత్తం 1500 మీటర్లుకు సిమెంట్ రోడ్లను రూ.2.10 కోట్లతో నిర్మిస్తున్నట్లు ఆమె తెలిపారు.


ప్రశంసా పత్రం అందుకుంటున్న విఆర్ఒ

ఇర్లపాడు విఆర్ఒకు ప్రశంసా పత్రం

ప్రజాశక్తి- పిసిపల్లి

మొంథా తుపాను సమయంలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా కృషి చేసిన మండల పరిధిలోని పెద ఇర్లపాడు విఆర్ఒ ఎస్‌కె. రఫీ అహ్మద్‌ను కలెక్టర్ రాజాబాబు అభినందించి ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విఆర్ఒ రఫీ అహ్మద్‌కు తహశీల్దారు ఉషా, విఆర్ఒల సంఘం నాయకుడు పిచ్చిరెడ్డి, ప్రజాప్రతినిధులు ప్రజాల సంఘాల నాయకులు , వివిధ పార్టీల నాయకులు అభినందనలు తెలిపారు.


ప్రశంసా పత్రం అందుకుంటున్న లాళ్లూరు తహశీల్దారు

తహశీల్దారుకు అభినందనలు

ప్రజాశక్తి-తాళ్లూరు

మొంథా తుపాను సమయంలో మండలంలో సమర్థవంతంగా పనిచేసిన తాళ్లూరు తహశీల్దారు బచ్చల వెంకట రమణారావును జిల్లా కలెక్టర్ రాజబాబు సన్మానించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా తాసిల్దార్ రమణారావును పలువురు అభినందించారు. శివరాంపురం గ్రామ విఆర్ఒ చంద్రశేఖర్‌ను కూడా కలెక్టర్ సన్మానించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌ను పలువురు విఆర్ఎలు అభినందించారు.

సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఇమామ్, మౌజన్ల వేతనాలకు సంబంధించి రెండో విడతగా రూ. 90 కోట్లు విడుదల చేసిన సందర్భంగా టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వమించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ముస్లిం మైనార్టీ రాష్ట్ర నాయకులు షేక్ సంధాని బాషా, టిడిపి మండల అధ్యక్షుడు మిం,ఆల బ్రహ్మయ్య పట్టణ అధ్యక్షుడు షేక్ యస్థాని, కూనపు రెడ్డి వెంకట సుబ్బారావు, షేక్ బచ్చే తదితరులు పాల్గొన్నారు.

రహదారి వెంబడి చెట్లు తొలగింపు

ప్రజాశక్తి- టంగుటూరు

అర్‌అండ్ బి రోడ్లు వెంబడి ఉన్న పెద్ద వృక్షాలను జెసిబితో తొలగిస్తున్నారు. అయినప్పటికీ అధికారులు చోద్యం చూస్తున్నారు. టంగుటూరు మండలం జయవరం గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డు వెంబడి ఉన్న భారీ వృక్షాలను జెసిబితో తొలగిస్తున్నారు. ఫలితంగా ప్రయాణికులు రాకపోకల సమయంలో అవస్థలు పడుతున్నారు. చెట్లను జెసిబితో కూల్చి ముక్కలు చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు స్పందించడం లేదు. మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ప్రభుత్వం చెబుతుంటే గ్రామంలోని నాయకులు భారీ చెట్లను కూల్చుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి భారీ వృక్షాలను తొలగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


జెసిబితో కూల్చివేసిన భారీ వృక్షం


ఎమ్మెల్యే ఉగ్రను ఆహానిస్తున్న ఆలయ అధికారులు

ఎమ్మెల్యే ఉగ్రకు ఆహ్వానం

ప్రజాశక్తి- సిఎస్‌పురం

ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న మహా పుష్పయాగ కార్యక్రమానికి హాజరుకావాలని కోరుతూ కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని దేవస్థానం వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ, ఇఒ గిరిరాజు నరసింహబాబు కోరారు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం కలిసి కార్యక్రమాన్ని సంబంధించిన కరపత్రాన్ని అందజేసి ఆహ్వానించారు. ఆదివారం రాత్రి 7 గంటలకు నిర్వహింస్తున్న శ్రీదేవి భూదేవి సమేత విష్ణుమూర్తి స్వామి మహా పుష్పయాగంలో పాల్గొనాలని కోరారు.

సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

ప్రభుత్వ నిర్లక్ష్యం, విద్యాశాఖ అలసత్వ కారణంగా ఎయిడెడ్ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ నేతలు ఆరోపించారు. ఆ మేరకు టీచర్స్ గిల్డ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె. వెంకట్రావు, ప్రభాకర్ రెడ్డి శనివారం ఓ ప్రకటనలో స్పష్టం చేశారు. జిల్లాలో విద్యార్థులు లేని 15 ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న 40 మంది ఉపాధ్యాయుల భవిష్యత్తు అనిశ్చితిలో ఉండకూడదన్నారు. వారికి శాశ్వత కౌన్సిలింగ్ నిర్వహించాల్సిందిగా డిమాండ్ చేశారు. జిల్లాలోని 40 ఎయిడెడ్ ఏకో-ఉపాధ్యాయ పాఠశాల లకు సిఆర్‌పిలను తక్షణం కేటాయించాలని కోరారు.

ఆకట్టుకున్న పుస్తక ప్రదర్శన

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా నాగులుప్ప లపాడు, ఉప్పుగుండూరు శాఖా గ్రంథాలయాల గ్రంతపాలకులు ధనమ్మ, ఎం.శ్రీనివాసులు ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల పుస్తకాలను ప్రదర్శించారు.నాగులుప్పల పాడులో ఎంఇఒ రమణయ్య పుస్తకప్రదర్శనను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయరాలు పద్మశ్రీ, గ్రామస్తులు పాల్గొన్నారు ఉప్పుగుండూరులో ప్రభుత్వజూనియర్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ పాలపర్తి శ్రీనివాసరావు ,మేడికొండ ఏస్కేల్ , అద్యాపకులు గడ్డం రాజేష్ పుస్తకప్రదర్శన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవా కార్యకర్త టి.సామ్యూల్ ,కమిటీ సభ్యులు హరిబాబు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

దర్శి: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పుస్తక ప్రదర్శన నిర్వహించారు. గ్రంథ పాలకురాలు విజయకుమార్రి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గురవయ్య, కోటయ్య, గోపి, వి. సుజాత, పద్మావతి, పేరమ్మ, ఉపాధ్యాయులు కాలేషా వలి, గ్రంథాలయ పాఠకలు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంతకాల సేకరణ

ప్రజాశక్తి-పిసిపల్లి : ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మండల పరిధిలోని లక్ష్మక్క పంచాయతీలో వైసిపి నాయకులు శనివారం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ పిలుపు మేరకు బద్దెల రత్నారెడ్డి ఆధ్వర్యంలో బొమ్ము దత్తాత్రేయ రెడ్డి నాయకత్వంలో సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో కోడూరి కొండారెడ్డి, అంజిరెడ్డి, మచ్చా మాలకొండయ్య, మచ్చా శ్రీను, చెన్నుపల్లి పెద నర్సారెడ్డి,మూలె మాల్యాద్రి, మందా మోహన్ రెడ్డి, అంద్ర భాస్కర్,ఆదాము, చల్లా మోహన్,చొప్పరపు నరసింహం పాల్గొన్నారు.


ప్రశంసా పత్రం అందుకుంటున్న ఎస్ఐ నాగమల్లేశ్వరరావు

టంగుటూరు ఎస్ఐకు ప్రశంసా పత్రం

ప్రజాశక్తి-టంగుటూరు

మొంథా తుపాను సమయంలో ప్రజల భద్రత కోసం విశేషంగా కృషి చేసిన టంగుటూరు ఎస్ఐ నాగమల్లీశ్వరరావును జిల్లా కలెక్టర్ రాజాబాబు అభినందించి ప్రశాంసా పత్రం అందజేశారు. తుపాను సమయంలో పొంగి ప్రవహిస్తున్న వాగుల వద్ద పటిష్టమైన ఎస్ఐ ప్రతిష్ట భద్రతా చర్యలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పి వి.హర్షవర్ధనరాజు, శింగరాయకొండ సిఐ హజరత్తయ్య పాల్గొన్నారు.



సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఆనందబాబు

సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

ప్రజాశక్తి - అమృతలూరు

మండలానికి చెందిన 7 మంది అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా వీరికి సిఎం సహాయ నిధి నుండి మంజూరైన రూ.4,50,702 నగదు చెక్కులు, ఎల్ఒసిలను శాసన సభ్యులు నక్కానంద బాబు చేతుల మీదగా బాధితుల కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం సహాయ నిధి ప్రజలకు ఒక వరం వంటిదని అన్నారు. అనారోగ్యంతో బాధపడే వారికి ఈ చెక్కులు ఎంతో దోహదపడతాయని అన్నారు. కార్యక్రమంలో వేమూరు ఎఎంసి చైర్మన్ గొట్టిపాటి పూర్ణ కుమారి పాల్గొన్నారు.



రూ.5 లక్షల చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం

ప్రజాశక్తి - చీరాల

తెలుగుదేశం కార్యకర్తల కుటుంబాలకు అన్ని వెళ్లాలా పార్టీ అండగా ఉండి కష్ట కాలంలో ఆదుకుంటుందని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. ఇటీవల మున్సిపాలిటీ 17వ వార్డు పరిధిలో రోడ్డు యాక్సిడెంట్‌లో మరణించిన టిడిపి కార్యకర్త లంకోతుల నరసింహారావు (50) కుటుంబాన్ని శనివారం శాసన సభ్యులు ఎంఎం కొండయ్య పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల వేసి నివాళులు అర్పించారు. మంత్రి, టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ స్ఫూర్తితో ఏర్పాటు చేసిన కార్యకర్తల సంక్షేమ నిధి నుంచి నరసింహారావు భార్య నాగేశ్వరమ్మకు రూ.5 లక్షల చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీ బలమని పేర్కొన్నారు. ఏ పరిస్థితుల్లోనైనా కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలబడటం తెలుగుదేశం ధర్మమని చెప్పారు. భవిష్యత్తులో ఏ సమస్య వచ్చినా తోడుగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఆయన వెంట టిడిపి నాయుకులు తేజ ఉన్నారు.

టిడిపి అధ్యక్షునిగా చేవూరి వాసురెడ్డి

ప్రజాశక్తి - సంతమాగులూరు



చేవూరి వాసురెడ్డి

టిడిపి మండల అధ్యక్షులుగా సంతమాగులూరుకు చెందిన యువ నాయకుడు చేవూరి వాసురెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సజ్జాపురంకు చెందిన అనంతవరపు దేవదానం, ఉపాధ్యక్షుడిగా పాతమాగులూరుకు చెందిన చల్లా కోటేశ్వరరావు ఎంపికయ్యారు. ఈనెల 25లోగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలిపారు. టిడిపి విజయంలో కీలక భూమిక సంతమాగులూరు పోషించేది కావడంతో ఆచితూచి అడుగులు వేశారని ప్రచారం. ఇప్పటివరకు టిడిపి అధ్యక్షులుగా ఉన్న అడవిపాలెంకు చెందిన గాడిపర్తి వెంకట్రావు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో కొరత ఏర్పడింది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని 20 పంచాయతీలు, 17 ఎంపీటీసీ స్థానాలు కూటమి కైవసం చేసుకునేందుకు పక్కా ప్రణాళికతో కమిటీ ఎంపిక చేసినట్లు ప్రచారం జరుగుతుంది. యువకుడు, వాక్ చాతుర్యం కలిగిన చేవూరి వాసురెడ్డి పేరును అధిక శాతం నాయకులు, కార్యకర్తలు ప్రతిపాదించినట్లు సమాచారం. ఆయన ఎంపిక పట్ల నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో బాణసంచా కాల్చి అభినందనలు తెలిపారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న సిఐటియు కార్యదర్శి తంగిరాల వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - అద్దంకి

స్త్రీ శక్తి పథకం అమలు తర్వాత ఆర్టీసీలో సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక డిపో నందు ఎస్‌డబ్ల్యుఎఫ్ ఆధ్వర్యంలో శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌డబ్ల్యుఎఫ్ జిల్లా కార్యదర్శి పి తిరుపతిరెడ్డి మాట్లాడారు. స్త్రీ శక్తి పథకం అమల్లోనికి వచ్చిన తరువాత బస్సుల్లో రద్దీ పెరిగిందని, సిబ్బందిపై పనిభారం పెరిగినదని అన్నారు. దీంతో విధుల్లో చిన్న చిన్న పొరపాట్లు జరుగుతున్నాయని అన్నారు. ఈ పొరపాట్లకు సిబ్బందిని అక్రమంగా యాజమాన్యం సస్పెన్షన్ చేస్తుందని అన్నారు. దీనిని ఎస్‌డబ్ల్యుఎఫ్ తీవ్రంగా ఖండిస్తున్నదని అన్నారు. బస్సుల్లో ఖాళీ లేక అక్కడక్కడ బస్సులు ఆపలేదని ఫిర్యాదులు వస్తున్నాయని, వీటిని అధిగమించాలన్నా, ప్రయాణికులకు ఈ పథకం సక్రమంగా అమలు జరగాలన్నా వెంటనే ఆర్టీసీ యాజమాన్యం 3వేలు బస్సులు కొనుగోలు చేయాల్సిన అవసరం ఉన్నదన్నారు. దీనికి అవసరమైన నిధులు ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని, సమస్య పరిష్కారానికి తోడ్పాటు అందించాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఆర్టీసీలో ఈపాటికే చాలామంది రిటైర్డ్ అయినందున వెంటనే 11వేల మందిని నియామకం చేయాల్సిన అవసరం ఉన్నదన్నారు. బస్సుల రద్దీ వల్ల ఆపలేని సందర్భంలో కొంత మంది ఆకతాయిలు సిబ్బందిపై దాడులు చేస్తున్నారని అన్నారు. అటువంటి వారిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి సిబ్బందికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. డ్యూటీల్లో టిమ్‌లలో చార్జింగ్ త్వరగా తగ్గిపోతున్నదని, సిబ్బందికి పవర్ బ్యాంక్స్ లేదా బస్సుల్లో చార్జింగ్ పాయింట్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఆర్టీసీ సిబ్బందికి ప్రమోషన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకరించినదని, కానీ యాజమాన్యం ప్రమోషన్స్ ఇవ్వటంలో జాప్యం చేస్తుందని అన్నారు. వెంటనే అడ్డంకులు తొలగించి ప్రమోషన్స్ ఇవ్వాలని కోరారు. సిబ్బందికి రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు. సమస్యలు వెంటనే పరిష్కరించాలని యాజమాన్యంను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, అనూష, కృష్ణారెడ్డి, కామేశ్వరరావు పాల్గొన్నారు.

చీరాల : ఆర్టీసీలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ డిపో వద్ద శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం వసంతరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెంచిన పనిగంటలు తక్షణమే తగ్గించాలని అన్నారు. ఉచిత బస్సు పథకం అమలుతో ఆర్టీసీపై భారీ భారం పడుతోందని అన్నారు. ఆగస్టు నుంచి ఇప్పటివరకు రూ.600 కోట్లు, సంవత్సరానికి రూ.3 వేల కోట్లు భారం పడుతుందని పేర్కొన్నారు. ఈ మొత్తాన్ని ప్రభుత్వం వెంటనే కేటాయించాలని డిమాండ్ చేశారు. రద్దీ 120 శాతం పెరిగిందని అన్నారు. దీనికి తగిన విధంగా సిబ్బంది సంఖ్య పెంచాలని సూచించారు. విద్యుత్ బస్సులు ప్రైవేట్‌కు ఇవ్వకుండా ఆర్టీసీకే కేటాయించాలని డిమాండ్ చేశారు. సిబ్బందిపై దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కెఎంపిఎల్ పేరిట కార్మికులపై జరుగుతున్న వేధింపులు మానుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ యూనియన్ నాయకులు ఈ కొండయ్య, కెబికె రెడ్డి, వైవి రావు, ఎస్ఆర్ఎం రావు, ఎస్‌కె భాష, సిహెచ్ వెంకటేశ్వరరావు, కెజై రావు, హయ్యర్ బస్సు యూనియన్ నాయకులు ఎన్ మాణిక్యరావు, జి రమేష్ పాల్గొన్నారు.



డిపో వద్ద ధర్నా చేస్తున్న ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు

ఇసుక ట్రాక్టర్ల కార్మికులకు పనులు కల్పించాలి

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని ఆవులవారిపాలెంలోని క్రీస్తు లంక ఇసుక క్వారీ కార్మికులకు, ఇసుక ట్రాక్టర్ల డ్రైవర్లతో జనరల్ బాడీ సమావేశం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో నిర్వహించారు. సమావేశంలో సిఐటియు జిల్లా కోశాధికారి సిహెచ్ మనీలాల్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి కృష్ణమోహన్ మాట్లాడారు. మండలంలో కృష్ణ నది వరదల తరువాత ఇసుక క్వారీలు ప్రారంభించకపోవడంతో అనేక మంది కూలీలు, కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే కలెక్టర్, స్థానిక శాసన సభ్యులు చొరవ చూపి ఇసుక క్వారీలు ప్రారంభించాలని కోరారు. గత మూడు నెలల నుండి లంక గ్రామాల్లో వరదలు, తుఫానుల వల్ల వ్యవసాయ పంటలు దెబ్బతిని పనులు లేక చాలా మంది కూలీలు, కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అధికారికంగా ఇసుక క్వారీ ప్రారంభించకపోవడంతో కొంత మంది కృష్ణా నదిలోకి వెళితే అధికారులు కేసును నమోదు చేస్తున్నారని అన్నారు. ఇసుక క్వారీలు వెంటనే ప్రారంభించాలని కోరారు. లంక గ్రామాల్లో అనేక మంది యువకులు ప్రైవేటు ఫైనాన్స్ సంస్థల ద్వారా రుణాలు తీసుకుని ట్రాక్టర్లు కొన్నారని, ఇసుక లేక పనులు లేకపోవడంతో నెలలు తరబడి ఫైనాన్స్ కట్టడంలో కార్మికులు, ట్రాక్టర్ డ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇసుక క్వారీలను ప్రారంభించాలని కోరారు. ఇటుక కార్మికులు, ఇసుక అవసరాలు ఉన్నవారికి ఉపయోగ పడే విధంగా స్థానిక అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. క్రీస్తు లంకలోని కూలీలు, కార్మికులు, ఇసుక ట్రాక్టర్ల యజమానులతో యూనియన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యూనియన్ అధ్యక్షుడిగా విప్పర రవి, కార్యదర్శిగా గడ్డం ప్రసన్న బాబు, కోశాధికారి నలిగల సీతారామయ్య, ఐదుగురుతో కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి సుబ్బారావు, సిఐటియు జిల్లా నాయకులు పి మనోజ్ పాల్గొన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు



బ్రాహ్మణ సదన్ ప్రారంభోత్సవంలో నరేంద్ర ర్మ, కోన రఘుపతి

బ్రాహ్మణుల అభ్యున్నతికి కార్పొరేషన్ కృషి

ప్రజాశక్తి - బాపట్ల

బ్రాహ్మణ సామాజిక వర్గం అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తోందని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. సూర్యలంక మార్గంలో హెచ్‌పి పెట్రోల్ బంక్ వద్ద నిర్మించిన భావపురి బ్రాహ్మణ సదన్ నూతన భావన సముదాయాన్ని మాజీ శాసన సభ్యులు కోన రఘుపతితో కలిసి నరేంద్ర వర్మ ప్రారంభించారు. కార్యక్రమంలో బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ చివుకుల దుర్గాప్రసాద్, బ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

ప్రజాశక్తి - బాపట్ల

విద్యార్థులు గ్రంథాలయాల్లో పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని ఎంఇఒ డి ప్రసాదరావు అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. పుస్తకాలు చదివితే విద్యార్థులకు జనరల్ నాలెడ్జి పెరుగు తుందని అన్నారు. దేశ నేతల జీవిత చరిత్ర పుస్తకాలు చవాలని, వారి అడుగుజాడల్లో నడవాలని అన్నారు. గ్రంథాలయ అధికారి అంగలకుదురు శివాజీ గణేషన్, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ చాపల సుబ్రహ్మణ్యం, కార్యదర్శి శేషాద్రి నాయుడు పాల్గొన్నారు.

సంతమాగులూరు : స్థానిక గ్రంథాలయ నందు 58వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గ్రంథ పాలకులు బాదం విజయభాస్కరరెడ్డి ఆధ్వర్యంలో 2వ రోజు పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు షేక్ షహనాజ్, సిఆర్ఎంటి ఆలకుంట ఆంజనేయులు పాల్గొన్నారు.

అద్దంకి : గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా 2వ రోజు శ్రీ హర్షిని డిగ్రీ కాలేజీ విద్యార్థినీ, విద్యార్థులు పుస్తక ప్రదర్శన, పుస్తక పఠనంలో పాల్గొన్నారు. గ్రంథాలయ ఉద్యమ నాయకులు మన్నం త్రిమూర్తులు అధ్యక్షత వహించినారు. గాడేపల్లి దివాకర్ దత్తు మాట్లాడారు. పుస్తక పఠనం మన జీవితానికి కరదీపిక లాంటిదని అన్నారు. ఐక్యవేదిక అధ్యక్షులు జ్యోతి రమేష్, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, బి రమేష్, శశిధర్, శ్రీను పాల్గొన్నారు.

రేపల్లె : గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పుస్తక ప్రదర్శన నిర్వహించారు. తహశీల్దారు మోర్ల శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ కె సాంబశివరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ పుస్తక పఠనం ఉన్నత వ్యక్తిత్వానికి పునాదని పేర్కొన్నారు. గ్రంథాలయంలో నిర్వహించిన పుస్తక ప్రదర్శన, గ్రంథాలయ నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రంథాలయ నిర్వాహకులైన కె స్వాతి కుమారు, వి జగన్ పాల్గొన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న అంగన్వాడీలు

ప్రీ స్కూల్ కొనసాగించాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

అంగన్వాడి వర్కర్స్‌లోనే ప్రీ స్కూల్ కొనసాగించాలని, ప్రీ స్కూల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ భట్టిప్రోలు, పల్లెటూరు, పల్లెకోన, సూరేపల్లి సచివాలయాల్లో అంగనవాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా నాయకురాలు రమాదేవి మాట్లాడారు. విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలకు ఇస్తున్న విధంగా తల్లికి వందనం, యూనిఫామ్ ఇవ్వాలని కోరారు. ప్రీ స్కూల్ విద్యార్థులకు ఇస్తున్న మెనూ పెంచాలని డిమాండ్ చేశారు. 3 నుంచి ఆరేళ్ల పిల్లలను ప్రైవేట్ స్కూల్స్‌లో అడ్మిషన్లు ఇవ్వకుండా జీవో ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి పి మనోజ్ కుమార్, అంగన్వాడి యూనియన్ నాయకులు చెల్లమ్మ, వాణి, మమత, వరలక్ష్మి, పద్మ, సుజాత, లక్ష్మి, అంజలి, రజిత, తులసి, పుష్పలత పాల్గొన్నారు.



బహిరంగ సభలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింగరావు


ర్యాలీలో డప్పు కళాకారుల ప్రదర్శన

కదం తొక్కిన కార్మికులు

ఉత్సాహభరితంగా.. మున్సిపల్ కార్మికుల ర్యాలీ

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

కనీస వేతనం అమలుతో పాటు తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, బానిస బతుకుల నుంచి విముక్తి చేయాలని నినదిస్తూ మున్సిపల్ పారిశుధ్య కార్మికులు కదం తొక్కారు. ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ 15వ రాష్ట్ర మహాసభలను పురస్కరించుకొని శనివారం నాడు ప్రకాశం జిల్లా, ఒంగోలులో ఉత్సాహభరిత వాతావరణంలో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర నలుమూలల నుంచి 26 జిల్లాలకు చెందిన మున్సిపల్ కార్మిక సంఘ నేతలు, కార్మికులు పెద్దఎత్తున తరలివచ్చారు. మహాసభల సూచకంగా 15 జెండాలు చేతపట్టిన మహిళా కార్యకర్తలు అగ్రభాగాన కదిలి రాగా రాష్ట్ర నలుమూలలకు చెందిన వివిధ సంస్కృతులను ప్రదర్శిస్తూ.. కళాకారుల ప్రదర్శనలతో ర్యాలీ సాగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాలను వ్యతిరేకిస్తూ.. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతన చట్టం అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం సవరించిన పనిగంటల చట్టం రద్దు చేయాలని, వేతనాల పెంచాలని.. డిమాండ్ చేస్తూ కార్మికులు నినదించారు. రాజకీయ వేధింపులు మానుకోవాలని, కార్మికుల అక్రమ తొలగింపు చర్యలు రద్దు చేయాలని కార్మికులు గళమెత్తారు. మున్సిపల్ కార్మికుల ర్యాలీకి సంఘీభావం ప్రకటిస్తూ.. పిడిఎఫ్ శాసనమండలి సభ్యులు బొర్రా గోపిమూర్తి ర్యాలీలో అగ్రభాగాన నడిచారు. మున్సిపల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.నాగభూషణం, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నరసింగరావు, మున్సిపల్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు, మున్సిపల్ ఫెడరేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యం.రమేష్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ పి కల్పన, సిఐటియు ఒంగోలు నగర కన్వీనర్ టి మహేష్ ర్యాలీ అగ్ర భాగాన నడిచారు.

మున్సిపల్ కార్యాలయం నుంచి ర్యాలీ..

ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్యాలయం నుంచి బయలుదేరిన ప్రదర్శన హెడ్ పోస్టు ఆఫీస్, చర్చి సెంటర్, మిరియాల పాలెం సెంటర్, మస్తాన్ దర్గా, పాత మార్కెట్, బాపూజీ మార్కెట్, అద్దంకి బస్టాండ్, తులసిరామ్ సెంటర్, బస్టాండ్ నుంచి కొత్త మార్కెట్ సభా స్థలి వరకు చేరుకుంది.


ఒంగోలులో మున్సిపల్ కార్మికుల భారీ ప్రదర్శన

మెడికల్ రిప్రజంటేటివ్ అసోసియేషన్ స్వాగతం..

ర్యాలీకి ఏపీ మెడికల్ రిప్రజంటేటివ్ అసోసియేషన్ చర్చి సెంటర్ వద్ద సంఘీభావం వ్యక్తం చేస్తూ స్వాగతం పలికారు. కాగా పలు ట్రేడ్ యూనియన్ల నేతలు, కార్మిక ఉద్యోగ సంఘాలు సయితం సంఘీభావం వ్యక్తం చేశాయి..


లెనిన్ వేషధారణలో ముండ్లమూరు మండలం, శంకరాపురానికి చెందిన గాలి వెంకటేశ్వర్లు (ఎర్రయ్య)

ఆకట్టుకున్న కళాప్రదర్శనలు..

ర్యాలీలో సోషలిజంకు ప్రతీకగా ముండ్లమూరుకు చెందిన లెనిన్ వేషధారి గాలి వెంకటేశ్వర్లు (యర్రయ్య) ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఒంగోలుకు చెందిన మున్సిపల్ కార్మికుడు అధిక ధరల భూతం వేషం, మరో ముగ్గురు కార్మికులు హిందూ, ముస్లిం, క్రిస్టియన్ వేషంలో మతసమరస్యాన్ని చాటి చెబుతూ ర్యాలీలో నడిచి ప్రత్యేక ఆకర్షణగా నిలవడం విశేషం. కడప జిల్లాకు చెందిన కంచుపాటి కిషోర్ నాయకత్వంలో శ్రీరాములు, రవి, హరి, పవన్, అభిలాష్, చరణ్, అనిల్, అజయ్, కిరణ్ తదితరులు ప్రదర్శించిన గరడీ (ఫైర్ ప్రదర్శన), అనంతపురానికి చెందిన లక్ష్మినరసమ్మ, నాగలక్ష్మి, మరియమ్మ, లక్ష్మి నారాయణ, నాగేంద్రం, మల్లేష్, వరలక్ష్మి తదితరులు తీన్ మార్ ప్రదర్శన, నెల్లూరు ఇతర జిల్లాలకు చెందిన కోలాటం, డప్పు ప్రదర్శనలు ర్యాలీలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

అలరించిన ప్రజానాట్యమండలి గేయాలు..

ర్యాలీ, బహిరంగ సభ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి పొత్తూరి సురేష్, అధ్యక్షులు భూతపాటి పేతురు, ఉపాధ్యక్షులు రాజారమేష్, మల్లెల సుజాత, గౌరవ అధ్యక్షులు ఉబ్బాకోటేశ్వరరావు, సుధాకర్, నగర కార్యదర్శి ఎస్ ఇంద్రజ్యోతి తదితర కళాకారులు ఆలపించిన అభ్యుదయ గేయాలు అలరించాయి.


ఫైర్ ప్రదర్శన


మత సామరస్యాన్ని చాటుతూ..


అధిక ధరల భూతం వేషధారణలో..

అరెస్టు చేయిస్తా.. జైలుకు పంపిస్తా

- అసత్య ఆరోపణలు చేస్తే ఇక సహించేది లేదు
- డబ్బులెవరైనా అడిగితే నేరుగా దృష్టికి తెండి
- అభివృద్ధి చేస్తుంటే అబద్ధాలు ప్రచారం చేస్తారా?
- రూ.8.50 కోట్లతో అభివృద్ధి పనులు చేశాం
- విలేకరుల సమావేశంలో ఎంఎల్ఎ కొండయ్య


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొండయ్య

ప్రజాశక్తి - చీరాల

నియోజకవర్గ అభివృద్ధికి విరామం లేకుండా కృషి చేయడంతోపాటు తుఫాను విపత్తు పరిస్థితుల్లో అధికారులు అందరిని సమన్వం చేసుకొని కష్టపడి పనిచేస్తేనే అధిష్టానం గుర్తించి సిఎం చంద్రబాబు అవార్డుతో సత్కారించారాని ఎంఎల్ఎ కొండయ్య అన్నారు. ఇలాంటి పరిస్థితిలో తనపైన అసత్య ఆరోపణలు చేస్తూ తన ప్రతిష్ట దెబ్బతీయాలని చూస్తూన్నారని, అలాంటి అబద్ధాలు ప్రచారం చేసేవారిని అరెస్టు చేయించి జైలుకి పంపిస్తానని హెచ్చరించారు. స్థానిక టిడిపి కార్యాలయం లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీ ఇండోర్ స్టేడియంలో 30వ సిసిఎ కన్ఫ్యూరెన్స్ జరుగుతుందని, దీనికి ఉపప్రధాని, గవర్నర్, సిఎం, మంత్రులు హాజరై పరిశ్రమలు, పెట్టుబడులు, రాష్ట్ర అభివృద్ధిపై చర్చ జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంలో ప్రభుత్వం వెంటనే నియోజకవర్గంలోని నాయునిపల్లి హ్యాండ్లుమ్ పార్క్ శంకుస్థాపన చేయాలని ఒక్క రోజు వ్యవది కూడా లేకుండా చెప్పకపోవడంతో హడావుడిగా చేయాల్సి వచ్చిందని అన్నారు. అందుకే అందరికి సమాచారం ఇవ్వలేక పోయమని అన్నారు. రోడ్లు, డ్రైన్లు, డ్రింకింగ్ వాటర్ వంటి మౌళిక వసతులకు రూ. 8.50 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఈపాటికే క్రిటికల్ కేర్ హాస్పిటల్ శంకుస్థాపన చేసి నిర్మాణంలో ఉందని తెలిపారు. గత 25 ఏంళ్లుగా పెండింగులో ఉన్న ఆటోనగర్ తిరిగి ప్రారంభించామని అన్నారు. అక్కడ 400 మందికి ప్లాట్లు కేటాయించినట్లు తెలిపారు. తాను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి ప్రతిదీ సవాల్‌గా తీసుకొని పని చేస్తున్నట్లు చెప్పారు. కుందేరు అభివృద్ధి, టూరిజం, ఫిషింగ్ హార్బర్, ఆర్ఓబి వంటి అభివృద్ధి పనులు ఆలోచన చేసి అధికారులను సమన్వయం చేసుకొని పూర్తి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి తరుణంలో కొంతమంది పనిగట్టుకుని అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. డబ్బులు అడుగుతున్నానని అబద్ధ ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. అలాంటి వారిని ఇకపై ఉపేక్షించేది లేదని అన్నారు. వాస్తవాలు నిరూపించాలని కోరారు. లేకుంటే అబద్ధ ప్రచారం చేసే వారిని అరెస్టు చేయించి జైలుకి పంపిస్తానని చెప్పారు. ఎలక్ట్రిసిటీ ట్రాన్స్‌ఫార్మర్ పెట్టేందుకు రూ.20వేలు అడిగినట్లు ప్రచారం చేశారని, అసలు ఇంత వరకు ఎలక్ట్రిసిటీటో ఏ ఉద్యోగి జోలికి వెళ్ళ లేదని అన్నారు. అంత అవసరం కూడా తనకు లేదన్నారు. రూ.2.75 లక్షలు జనాభా ఉన్న నియోజక వర్గంలో ఎక్కడ ఎం జరుగుతుందో ఎలా తెలుస్తుందని అన్నారు. ఏదైనా సమస్య ఉంటే తన ద్రుష్టికి తీసుకు రావాలని అన్నారు. అధికారాన్ని ఎలా ఉపయోగించు కోవాలో, ఎలా ఇబ్బంది పెట్టాలో తనకు తెలుసని అన్నారు. తాను అలా ప్రవర్తించననే రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్నారని, ఇప్పటికైనా అబద్ధ ప్రచారాలు మానుకోవాలని అన్నారు. సమావేశంలో మునిసిపల్ ఛైర్మన్ మించాల సాంబశివరావు, టిడిపి సీనియర్ నాయకులు పొగదండ రవికుమార్ పాల్గొన్నారు.


అధికారులతో ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

పర్యావరణాన్ని పరిరక్షించండి

ప్రజాశక్తి - బాపట్ల

భవితరాలను కాలుష్యం కోరల నుండి కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. తహశీల్దారు కార్యాలయ ఆవరణలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్రలో పాల్గొన్న ఆయన అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వర్ణాంధ్ర, స్వచ్ఛంధ్ర సాకారానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అన్నారు. నేటి మొక్కలే భవిష్యత్తులో మహావృక్షాలై జాతిని వాతావరణ కాలుష్యం నుండి కాపాడతాయని అన్నారు. ఇందుకోసం ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ బూనాలని అన్నారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డిఆర్ఓ గంగాధరగౌడ్, ఆర్డిఓ పి గ్లోరియా, తహశీల్దారు షేక్ సలీమా, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, రైల్వే బోర్డు మాజీ సభ్యుడు నియాజీ పాల్గొన్నారు.


పుస్తకాలు అందజేస్తున్న ఉపాధ్యాయులు

గిరిజన వేషధారణలో నృత్య ప్రదర్శన

ప్రజాశక్తి - బట్టిప్రోలు

మండలంలోని అద్దేపల్లిలోని ప్రాథమిక పాఠశాల్లో బిర్సా ముండ 150వ జయంతి సందర్భంగా బాల, బాలికలు గిరిజన వేషధారణలో నృత్య ప్రదర్శన చేశారు. 5వ తరగతి విద్యార్థినిలు వేషధారణలో అందర్నీ ఆకట్టుకున్నారు. కార్యక్రమానికి విచ్చేసిన బొలిశెట్టి శ్రీనివాసరావు విద్యార్థులకు రాత పుస్తకాలు బహుమతిగా అందించారు. కార్యక్రమంలో హెచ్ఎం వంగర విజయలక్ష్మి, నీలా సుధారాణి, కాలేపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.


పాఠశాల తనిఖీలె పాల్గొన్న ఎంఈఓ లాజరు

పాఠశాల రికార్డుల పరిశీలన

ప్రజాశక్తి - బట్టిప్రోలు

స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు మండల అకాడమిక్ ఫోరం పాఠశాల తనిఖీ నిర్వహించారు. తనిఖీలో ఎంఇఒలు పి లాజరు, నీలం దేవరాజ్, ఎకడమిక్ ఫోరం సభ్యులు పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థుల్లో అభ్యసన స్థాయిలు, పాఠశాల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేసారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎస్‌కె హుస్సేన్, ఉపాధ్యాయులు ఆత్మూరి సుబ్బారావు, రమా కుమారీ, వాణిశ్రీ, మాధవి లత పాల్గొన్నారు.

నేడు మంత్రి గొట్టిపాటి రాక

ప్రజాశక్తి - పంగులూరు

మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదివారం మండలంలోని తూర్పు కొప్పెరపాడు, రామకూరు గ్రామాల్లో పర్యటించనున్నట్లు చిలకలూరిపేటలోని మంత్రి క్యాంపు కార్యాలయం ప్రతినిధులు ప్రకటన విడుదల చేశారు. తూర్పు కొప్పెరపాడు బీసీ కాలనీలో నిర్మించిన కమ్యూనిటీ హాలు ప్రారంభం, గ్రామంలో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లు ప్రారంభిస్తారని స్థానిక టిడిపి నాయకులు తెలిపారు. మండలంలోని రామకూరులో ఇటీవల విద్యుత్ షాక్‌తో మరణించిన షేక్ మహమ్మద్ అలీ కుటుంబాన్ని పరామర్శిస్తారని తెలిపారు.

పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలి

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని తిమ్మాయపాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాలలో స్వచ్ఛంద్ర స్వర్ణాంధ్ర ప్రోగ్రాంలో భాగంగా జెడ్‌పి డిప్యూటీ సీఈఓ, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ పి బాలమ్మ, ఎంపిడిఒ వరూధిని, ఎంఇఒ కెవి శ్రీనివాసరావు విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఈఓ బాలమ్మ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలలకు హాజరవ్వాలని అన్నారు.

పంగులూరు : కలుషితమైన నీటిని తాగితే వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని, శుద్ధమైన నీటిని తాగటం వలన ఆరోగ్యం భద్రంగా ఉంటుందని మండల ప్రత్యేక అధికారి ఎం అనంతరాజు అన్నారు. 3వ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొండమంజులూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో నిర్వహించారు.

యద్దనపూడి : మండల కేంద్రమైన యద్దనపూడిలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు అనుసరించి ప్రతి నెల 3వ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర ఎంపిడిఒ జావేద్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ కృష్ణ, ఎపిఎం వెంకట్రావు, యద్దనపూడి సచివాలయ కార్యదర్శి శ్రీను, ఎపిఒ రేణుకా, సిఒ చిట్టీ వాబు, శుభాషిణి, శుసుప్రియ, వాసు, అంకమ్మ, వెలుగు సిసిలు రవి కమార్, పవన్ రామ్, రవి బాబు పాల్గొన్నారు.

బల్లికురవ : ప్రతి నెల 3వ శనివారం ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం స్వచ్ఛభారత్ నిర్వహిస్తున్నట్లు ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయం నుండి బల్లికురవ నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ, మానవహార ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కుసుమకుమారి పాల్గొన్నారు.

భట్టిప్రోలు : పరిసరాల పరిశుభ్రత తోపాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఎంపిడిఒ బి వేణుగోపాల్ అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రలో భాగంగా శనివారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయం, ఐలవరం జడ్పీ హైస్కూల్ నందు జరిగిన కార్యక్రమంలో ప్రత్యేక అధికారి బి వేణుగోపాల్, ఎంపిడిఒ ఎస్ వెంకటరమణ మాట్లాడారు. విద్యార్థులతో కలిసి మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దారు ఎం శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపిడిఒ విజయ్ బాబు, ఎపిఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

నిజాంపట్నం : కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపిడిఒ ఎన్ నాగలక్ష్మి అధ్యక్షతన స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ మరుగుదొడ్లు వినియోగించాలని అన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఎఇ లక్ష్మీనారాయణ, ఎపిఎం డి మస్తానరావు, సీసీ శేషగిరిరావు, కాద్యదర్శి శ్రీజివాసరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పిఆర్ ప్రసాద్

సమయపాలనే విజయానికి సోపానం

ప్రజాశక్తి - బాపట్ల

సమయపాలనే విద్యార్థుల విజయానికి రాజమార్గమని వ్యవసాయ కళాశాల 1992వ బ్యాచ్ పూర్వ విద్యార్థి, జిఎస్‌టి చెన్నై జాయింట్ కమిషనర్ పిఆర్ ప్రసాద్ (ఐఆర్ఎస్) అన్నారు. స్థానిక వ్యవసాయ కళాశాలలో జరుగుతున్న దీక్షారంభ్ ఆరో రోజు ఆయన హాజరయ్యారు. సమయం ఎంతో విలువైనదని అన్నారు. దానిని వృధా చేయకుండా చదువులపై దృష్టి పెట్టాలని అన్నారు. దీంతో పోటీ ప్రపంచంలో విజయం సాధించేందుకు దోహద పడుతుందని అన్నారు. సమయాన్ని ఇతర ప్రాపంచిక విషయాల కోసం వృధా చేయకుండా జాగ్రత్తపడాలని అన్నారు. విద్యార్థులపై మొబైల్ ఫోన్ తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. సెల్ ఫోన్ ఉపయోగించే విధానంపై జీవితం ఆధారపడి ఉంటుందని అన్నారు. జీవితంలో మనం అనుకున్నవన్నీ జరగవన్నారు. కొన్ని విపత్కర పరిస్థితులు సంభవించే పరిస్థితులు ఎదురవుతాయని అన్నారు. వాటిని సానుకూలంగా ఎదుర్కొని ముందుకు సాగాలన్నారు. ప్రతి విద్యార్థి సవ్యసాచిలా లక్ష్య సాధనపై దృష్టి సారించాలని అన్నారు. కార్యక్రమంలో అసోసియేట్ డీన్ పి ప్రసూనరాణి, లాల్ అహమద్, మొహమ్మద్ పాల్గొన్నారు.

పీఎం ప్రణామ్ కిసాన్ సంగోష్ఠి నిర్వహణ


మాట్లాడుతున్న శాస్త్రవేత్త ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని పెడలంకలో మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ప్రాంతీయ మేనేజర్ ఎస్ చంద్రశేఖర్ నేతృత్వంలో ఉద్యాన శాఖ సమన్వయంతో 'పీఎం ప్రణామ్ కిసాన్ సంగోష్ఠి' ఘనంగా నిర్వహించారు. పెదలంక, పేసర్లంక, చింతమోటు గ్రామాల నుండి 100 మంది రైతులు పాల్గొన్నారు. సేంద్రియ ఎరువుల ప్రాముఖ్యత, పీఎం ప్రణామ్ పథకం లబ్ధి, రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించడం, నేల ఆరోగ్య పరిరక్షణ, ఉద్యాన పంటల అభివృద్ధి వంటి అంశాలపై నిపుణులు రైతులకు అవగాహన కల్పించారు. సిటీ కంపోస్ట్, ఆర్గానిక్ మాన్యూర్, పిఆర్ఒఎం, మోలాసిస్ ఆధారంగా తయారయ్యే పొటాషియం వంటి సేంద్రియ ఎరువుల ప్రయోజనాలు వివరించారు. 'రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, నేల ఆరోగ్యాన్ని రక్షించడమే పీఎం ప్రణామ్ పథకం ప్రధాన లక్ష్యం' అని పేర్కొన్నారు. ఉద్యాన శాఖ అధికారి మాట్లాడుతూ ఎస్ఎంఎస్ ఖలీమ్ ఉద్యాన పంటలపై ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, పథకాలు, శిక్షణపై రైతులకు అవగాహన కల్పించారు. సేంద్రియ ఎరువుల వాడకం పంటల దిగుబడి, నాణ్యత పెంచుతుందని తెలిపారు. సీనియర్ సైంటిస్ట్ కె ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ వర్మీ కంపోస్ట్, బయో ఫర్టిలైజర్స్ తదితర సేంద్రియ ఉత్పత్తుల వినియోగం, ప్రయోజనాలు వివరించారు. హార్టికల్చర్ ఆఫీసర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉన్న ఉద్యాన పంటల ప్రభుత్వ పథకాలు, అర్హతలు, లబ్ధి విధానాలు వివరించారు. కార్యక్రమంలో ప్రగతిశీల రైతులు వేణులపల్లి వీరాంజనేయులు, రత్నగోపాల్, శ్రీ రఘువేంద్ర బాబు, వెంకటస్వామి, నాగేంద్ర చౌదరి పాల్గొన్నారు.

17 నుండి ఆధార్ క్యాంపులు

ప్రజాశక్తి - పంగులూరు

ఈనెల 17నుండి 26వరకు మండలంలోని సచివాలయాల్లో ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ స్వరూపురాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల్లో చదువుకునే విద్యార్థుల బయోమెట్రిక్ అప్డేట్ చేసేందుకు ఈ ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆయా గ్రామాల సచివాలయాల్లో నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ నెల 17, 18తేదీల్లో రేణింగవరం, అలవలపాడు సచివాలయాలకు సంబంధించి రేణింగవరం సచివాలయంలో, కొండమంజులూరు, రామకూరు సచివాలయాలకు సంబంధించి కొండమంజులూరు సచివాలయంలో ఆధార్ క్యాంపులు జరుగుతాయని అన్నారు. 19, 20 తేదీల్లో పంగులూరు1, 21, 22 తేదీల్లో పంగులూరు2, 24, 25 చందలూరు సచివాలయంలో, 26న పంగులూరులో ఆధార్ క్యాంపులు జరుగుతాయని చెప్పారు.



ఎంపీ కృష్ణ ప్రసాద్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

విశాఖపట్నంకు రైలు ఏర్పాటుచేయాలి

ప్రజాశక్తి - వేమూరు

జిల్లాలోని రేపల్లె నుండి వేమూరు, తెనాలి మీదుగా విశాఖపట్నంకు ప్రత్యేక రైలు ఏర్పాటు చేసి నడిపించాలని కోరుతూ అంబేద్కర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్‌కు వినతి పత్రం శనివారం అందజేశారు. ఈ సందర్భంగా యాక్ట్ సభ్యులు ఆళ్ళమూడి ప్రభాకర్ మాట్లాడుతూ సిఐఐ సదస్సులో పాల్గొనడానికి విశాఖపట్నంకు వచ్చిన లోకసభ ప్యానల్ స్పీకర్, ఎంపీ కృష్ణ ప్రసాద్‌ను విశాఖపట్నంలో కలసి పుష్ప గుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అర్జి పరిశీలించిన ఎంపి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని చెప్పారు. కార్యక్రమంలో యాక్ట్ సెక్రటరీ పి భీమారావు, యాక్ట్ విశాఖపట్నం కోఆర్డినేటర్ గుమ్మడి ఆదినారాయణ మూర్తి పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచండి

ప్రజాశక్తి - పంగులూరు

గ్రామాల్లో పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపిడిఒ కె స్వరూపరాణి అన్నారు. స్థానిక సుస్థిరాభివృద్ధి లక్ష్యాల క్రింద థీమ్ 5 క్లీన్ అండ్ గ్రీన్ విలేజెస్‌పై మండల స్థాయిలో పొదుపు సంఘాలు, విఓఏలకు ఒకరోజు శిక్షణ ఎంపిడిఒ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ కె సుమంత్, ఎపిఎం కోటేశ్వరరావు, రిసోర్స్ పర్సన్స్ బి రాంబాబు, లామ్ సునీత పాల్గొన్నారు.

యద్దనపూడి : స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో డ్వాక్రా స్వయం సహాయం సంఘ సభ్యులు, డిజిటల్ అసిస్టెంట్లకు ఒక రోజు శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ పిటివి కృష్ణ, ఎపిఎం వెంకటరావు, టిఒటి సిహెచ్ శ్రీనివాస్ శిక్షణ ఉద్దేశ్యం వివరించారు.



వివరాలు వెల్లడిస్తున్న రూరల్ సీఐ శేషగిరిరావు

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తులు అరెస్టు

ప్రజాశక్తి - చీరాల

ఒడిస్సా నుండి కూలీలను తీసుకువచ్చి వేటపాలెంలో పనులు చేయిస్తూ అదే అదునుగా ఒడిస్సా నుండి గంజాయి తీసుకువచ్చి విక్రయాలు జరుపుతున్న యువకులను రూరల్ సీఐ శేషగిరిరావు ఆదేశాలు మేరకు వేటపాలెం మండలం జబ్బార్ కాలనీలో ఎస్ఐ జనార్ధనరావు అరెస్టు చేశారు. ఈ విషయంపై చీరాల రూరల్ సిఐ శేషగిరిరావు, ఎస్సై జనార్ధన్‌తో కలిసి వివరాలు వెల్లడించారు. ఓడిశాకు చెందిన ప్రభాకర్ అనే వ్యక్తి జబ్బార్ కాలనీలో నివాసం ఉంటున్నాడని, తరచూ కార్మికులను తీసుకువస్తూ అక్కడి స్నేహితుడు అనిల్ గౌడ్ వద్ద నుంచి గంజాయి కొనుగోలు చేసి వేటపాలెం పరిసరాల్లో విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో దాడులు చేశామని తెలిపారు. గంజాయి విక్రయిస్తున్న ప్రభాకర్‌తో పాటు గంజాయి కొనుగోలు చేస్తున్న నారాయణ సాహూ, వేటపాలెంకు చెందిన షేక్ ఇమ్రాన్ బాషా, కటారి వెంకటేశ్వర్లు, బత్తుల ఉదయ్, ఆవుల వెంకన్నను అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితుల నుండి 1250 గ్రాములు గంజాయి, రూ.వెయ్యి నగదు, 4 బైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గంజాయిపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతుందని అన్నారు. గంజాయి రవాణా, విక్రయాలకు పాల్పడితే కఠిన చర్య తప్పవని హెచ్చరించారు. ఎవరైనా విక్రయాలకు పాల్పడుతున్నట్లు సమాచారం అందితే పోలీసుల దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. ముద్దాయిలను అరెస్టు చేయడంతో రూరల్ సీఐ శేషగిరిరావు, ఎస్సై జనార్ధన్, పోలీసు సిబ్బంది బాజీత్, శ్రీను, బలరామయ్య, శ్రీనివాసరెడ్డిని ఎస్పీ ఉమా మహేశ్వరరావ్ ప్రశంసించారు.

కుందేరు అభివృద్ధిపైనే పట్టణ భవిష్యత్తు..

- కుందేరులో పూడికతీసి పారుదల కల్పించాలి
- రౌండ్ టేబుల్ సమావేశంలో డిమాండ్

ప్రజాశక్తి - చీరాల

పట్టణ భవిష్యత్తు పూర్తిగా కుందేరు అభివృద్ధిపైనే ఆధారపడి ఉందని ప్రజా వేదిక వ్యవస్థాపక కార్యదర్శి గుమ్మడి ఏసురత్నం అన్నారు. స్థానిక ఎన్జీఓ కార్యాలయంలో కుందేరు డ్రైన్స్ అభివృద్ధి పోరాట కమిటీ రౌండ్ టేబుల్ సమావేశం సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి ఎన్.బాబురావు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ రోజు రోజుకూ ఒత్తిడికి లోనవుతోందని అన్నారు. చిన్నపాటి వర్షానికే ప్రధాన రహదారులు నీట మునుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కుందేరులో నీటి పారుదల సక్రమంగా జరగకపోవడంతో సమస్యలు మరింత తీవ్రమవుతున్నాయని అన్నారు. దీనిపై ప్రభుత్వం అత్యవసర చర్యలు తీసుకోవాలని కోరారు. కుందేరులో పూడికతీసి మురుగునీరు సముద్రంలో కలిసేలా చర్యలు చేపట్టాలని అన్నారు. భవిష్యత్తు పట్టణ అవసరాలను దృష్టిలో పెట్టుకొని కొత్త పట్టణ ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు ఇబ్బందులు రాకుండా కుందేరు డ్రైనేజీ



మాట్లాడుతున్న సిపిఎం నేత ఎన్ బాబురావు

వ్యవస్థపై సమగ్ర నివేదిక సిద్ధం చేసి అమలులోకి తేవాలని అన్నారు. సమావేశంలో గోసాల ఆశీర్వాదం, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్, కొత్తపేట మాజీ సర్పంచ్ చుండూరు వాసు, జనసేన ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి గూడూరు శివరామ ప్రసాద్, దాసరి ఇమ్మానుయేలు, బ్రహ్మయ్య, చిరంజీవి, రామేశ్వరం కుమార్, బాసి పైడియ్య, జయరాజు, షేక్ జిలానీ, షేక్ మొహిద్దిన్, దోగుపర్తి కృష్ణ, పత్తిపాటి యేసుదాసు, దేవరపల్లి కోటేశ్వరరావు, ప్రసాద్, పోతురాజు, ముసలయ్య, దేవరపల్లి సుబ్బారావు పాల్గొన్నారు.

వన సమారాధన ద్వారా స్నేహ సంబంధాలు

ప్రజాశక్తి - రేపల్లె

కార్తిక వన సమారాధన ద్వారా స్నేహ సంబంధాలు మరింత పెంపొందుతాయని మంత్రి అనగాని సత్య ప్రసాద్ అన్నారు. పట్టణంలోని ఉప్పూడి రోడ్డులోని కిసాన్ నగర్ నందు మాగంటి వారి తోట నందు కాకతీయ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమ్మవారి ఆత్మీయ కార్తీక సమారాధన శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనందబాబు, మాజీ శాసన సభ్యులు ముమ్మనేని వెంకటసుబ్బయ్య, దేవినేని మల్లికార్జున రావు, పరిటాల యువసేన అధ్యక్షులు దండమూడి ధరణి కుమార్, కాకతీయ సేవా సమితి జిల్లా



సత్కరిస్తున్న మంత్రి సత్యప్రసాద్

ప్రెసిడెంట్ ఆచంట రమేష్ బాబు, ఎపి ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకటరావు, కాకతీయ కల్చరల్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

పరిశుభ్రమైన జిల్లాగా బాపట్ల: కలెక్టర్

ప్రజాశక్తి - నగరం

పరిశుభ్రమైన జిల్లాగా బాపట్ల జిల్లాను తీర్చిదిద్దేందుకు అందరు కృషి చేయాలని కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. మండలంలోని శ్రీ వెలగపూడి రామకష్ణ స్మారక కళాశాల నందు స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ హాజరైయ్యారు. కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారి డాక్టర్ విజయమ్మ, రేపల్లె ఆర్‌డిఒ రామలక్ష్మి, ఎంపిడిఒ బి శ్రీనివాసరావు, తహసీల్దార్ జి



స్వర్ణాంధ్ర ర్యాలీ ప్రారంభిస్తున్న కలెక్టర్ వి వినోద్ కుమార్

నాంచారయ్య, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అనగాని హరికష్ణ, ఎన్‌సిసి ఆఫీసర్ వి సాంబమూర్తి పాల్గొన్నారు.

గంజాయి విక్రయాలకు పాల్పడితే చర్యలు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

జిల్లాలో గంజాయి రవాణా, విక్రయాలకు పాల్పడినా, కలిగి ఉన్నా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ బి ఉమామహేశ్వర్ హెచ్చరించారు. డ్రగ్స్ డిటెక్షన్ కిట్‌ను పోలీసు ప్రధాన కార్యాలయంలో శనివారం ఓపెన్ చేసి పరిశీలించారు. కిట్‌ను ఏ విధంగా వినియోగించు విధానం అడిగి తెలుసుకున్నారు. కొందరు తమ స్వలాభం కోసం గంజాయి వంటి మాదకద్రవ్యాలు ద్రవ రూపాల్లో, చాక్లెట్ లాంటి పదార్థాల లాగా తయారుచేసి రవాణా విక్రయాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. అటువంటి వాటిని సైతం డ్రగ్స్ డిటెక్షన్ కిట్‌ల సహాయంతో



డిటెక్షన్ కిట్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ బి ఉమామహేశ్వర్

సులభంగా పరీక్షించి నిర్ధారించుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌బి2 ఇన్‌స్పెక్టర్ ఎం రాంబాబు, క్లూస్ టీమ్ ఎస్ఐ కె వెంకటేష్ పాల్గొన్నారు.

వసతి గృహాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

గిరిజన సమస్యలపై బ్రిటిష్ పాలకులతో పోరాటాలు చేసిన నాయకుడు బిర్సా ముండను ఆదర్శంగా తీసుకొని గిరిజనులు అభివృద్ధి చెందాలని సంయుక్త కలెక్టర్ భావన కోరారు. వేటపాలెం గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో బిర్సాముండా 150వ జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చదువుకుంటే ఆర్థికంగా అభివద్ధి చెందుతారని తెలిపారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి బి ప్రకాష్ రావు, తహశీల్దార్, పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మి, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వీరయ్య, నాయకులు దేవరకొండ రాము, కొమరగిరి ప్రసాద్ రావు, భగవాన్, ఆశ్రమ పాల్గొన్నారు.




శిక్షణా తరగతుల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొండయ్య

అభివృద్ధి దిశగా పనిచేయాలి

ప్రజాశక్తి - చీరాల

ఎల్ఎస్‌డిజిఎస్ శిక్షణకు హాజరైన అందరు గ్రామాల సమగ్ర అభివృద్ధి, కీలక రంగాలపై లోతైనా అధ్యాయనం చేసే దిశగా కృషి చేయాలని ఎమ్మెల్యే కొండయ్య అన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్‌పై వార్షిక కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మండల స్థాయి శిక్షణా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరిక నిర్మూలన, ఆరోగ్యం, శిశు సంక్షేమం, తాగునీటి నిర్వహణ, పర్యావరణ సుస్థిరత, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సామాజిక న్యాయం, మంచి పాలన, లింగ సమ్మేళనం వంటి అంశాలు, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు ప్రధానమైనవని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ విజయమ్మ, ఐకేపీ ఎపిఎం మధుసుదనరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్‌డిఒ రామలక్ష్మి

అత్యాచార నిరోధక చట్టాన్ని అమలు చేయాలి

ప్రజాశక్తి - రేపల్లె

అత్యాచార నిరోధక చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఆర్డిఓ ఎన్ రామలక్ష్మి పేర్కొన్నారు. స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో బడుగు వర్గ అత్యాచార నిరోధక చట్టం, మాన్యువల్ స్కావెంజర్స్ నిరోధక చట్టం ఉద్దేశించి డివిజనల్ స్థాయి కమిటీ మీటింగ్ శనివారం నిర్వహించారు. కమిటీ సభ్యులు డిఎస్పి ఆవుల శ్రీనివాసరావు మాట్లాడుతూ నేర ప్రవృత్తి, వివక్షకు తావులేని సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. చట్టాల పరిధి, వాటి అమలు, ప్రజల సహకారం, అధికారుల బాధ్యతలు వంటి అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో తహశీల్దార్లు, ఎంపిడిఒలు, డిఎల్పిఓ, ఎన్జీఒలు పాల్గొన్నారు.

రవీంద్ర బాబుకు పిహెచ్‌డి ప్రధానం

ప్రజాశక్తి - కొల్లూరు

కొల్లూరు గ్రామానికి చెందిన ప్రస్తుతం గుంటూరు ఎంబిటిఎస్ ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల్లో శాఖాధిపతిగా పనిచేస్తున్న యండ్రపాటి రవీంద్రబాబు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నంబూరులోనే కంప్యూటర్ ఇంజనీరింగ్ విభాగంలో తను డాక్టర్ ఆఫ్ ఫిలాసిప్ పిహెచ్డి డిగ్రీ విజయవంతంగా పూర్తి చేశారు.

స్విమ్మింగ్ పూల్‌లో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - బాపట్ల

రూరల్ ఎస్ఐ శ్రీనివాసులు తెలిపిన వివరాల ప్రకారం గుంటూరు శ్రీనగర్‌కు చెందిన ముగ్గురు స్నేహితులు తుమ్మలచెరువు వంశీ (27) ముట్లూరి రత్నరాజు, పెసరపాటి నవీన్ ఓ వివాహానికి హాజరయ్యేందుకు ఈనెల 14న బాపట్ల వచ్చారు. వీరంతా సన్నీ రిసార్ట్స్‌లో ఒక గదిలో దిగారు. ఫోన్ మాట్లాడేందుకు మద్యం మత్తులో ఉన్న వంశి రిసార్ట్స్ గది నుండి బయటకు వచ్చి స్విమ్మింగ్ పూల్ అంచున ఫోన్ మాట్లాడుతూ అకస్మాత్తుగా స్విమ్మింగ్ పూల్లో జారిపడ్డాడు. రిసార్ట్స్ నిర్వాహకులు, స్నేహితులు గమనించి వెంటనే స్విమ్మింగ్ పూల్ నీటిలో నుండి వంశీని బయటికి తీశారు. అప్పటికే ప్రాణాలు కోల్పోయాడని ఎస్ఐ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఏరియా వైద్యశాలకు తరలించారు. స్నేహితుల వద్ద నుండి సమాచారం సేకరిస్తున్నట్లు తెలిపారు. మృతుడు టిటిడిలో ఉద్యోగం చేస్తూ మూడు నెల్ల క్రితం సస్పెండ్ అయినట్లు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నట్లు వివరించారు. మృతుడి తల్లి, దండ్రులకు సమాచారాన్ని తెలిపాని చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సమసమాజ మార్పు దిశగా అడుగులు..

- ఎంఎల్‌సి బొర్రా గోపిమూర్తి
- ఉత్తేజభరితంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధుల మహాసభ..



మహాసభలలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ గోపిమూర్తి

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రతినిధుల మహాసభ ఉత్తేజ భరితంగా ప్రారంభించారు. ప్రతినిధుల మహాసభకు ఎంఎల్‌సి గోపి మూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమసమాజ మార్పు దిశగా అడుగులు కదిపేందుకు ప్రతి ఒక్కరూ కషి చేయాలని తద్వారా మన బ్రతుకులు మారతాయని శాసనమండలి సభ్యులు బొర్రా గోపిమూర్తి ఉద్ఘాటించారు. శనివారం సాయంత్రం ఒంగోలు కొత్తమార్కెట్ వద్ద షాదీఖానా (కామ్రేడ్ జి.సుబ్బారావు నగర్)లో జరిగిన ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ 15వ రాష్ట్ర మహాసభల సందర్భంగా జరిగిన ప్రతినిధుల సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ కార్పొరేట్ వర్గాల ప్రయోజనం కోసం చట్టసభలను వేదిక చేసుకుంటుంటున్నట్లు గుర్తు చేశారు. ఉద్యోగ, కార్మికుల,శ్రామిక ప్రజల పక్షాన ఏ ఒక్కరూ చర్చించే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన వర్షాకాల సమావేశాల సందర్భంగా కేంద్రం జిఎస్‌టి తగ్గించిందని, సూపర్ సేవింగ్స్ పేరుతో సూపర్ జిఎస్‌టి పేరుతో మోడీకి కతజ్ఞతలు తెలిపేందుకు చట్టసభను వేదికగా చేసుకోవడం విచారకరమన్నారు. కుటుంబానికి రూ.15 వేలు ఆదా చేసినట్లు ప్రభుత్వం వేడుకలు చేపట్టడం పట్ల తీవ్ర అక్షేపణ వ్యక్తం చేశారు. మొన్నటి వరకు ప్రజల ముక్కుపిండి వసూలు చేసిన జిఎస్‌టి గురించి చర్చ లేకపోవడం కార్పొరేట్ వర్గ స్వభావం తేటతెల్లమవుతుందని ధ్వజమెత్తారు.

కాగా విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ.11 వేల కోట్లు కేటాయించిన మోడీకి కతజ్ఞతలు తెలిపే తీర్మానం కూడా అటువంటిదేనన్నారు. కేంద్రం కేటాయించిన రూ.11 వేల కోట్లు బకాయిలు చెల్లింపులు, జిఎస్టి చెల్లింపులకేనన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమపై మంత్రి లోకేష్ ప్రకటనకు, సోము వీర్రాజు ప్రకటనకు పొంతన లేదని, దానిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిశ్రమను ప్రైవేటికరించబోమని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా గత ప్రభుత్వం 17 మెడికల్ కాలేజీలు మంజూరు చేసి 50ఎకరాలు చొప్పున స్థలం కేటాయించగా, కూటమి ప్రభుత్వం పిపిపి పేరుతో ఎకరాకు కేవలం రూ.5లు చొప్పున 66ఏళ్ల పాటు లీజు పేరుతో కంపెనీలకు కట్ట బెట్టేందుకు కుట్ర చేస్తున్నట్లు ధ్వజమెత్తారు. 66 ఏళ్ల పాటు లీజుకిస్తే తిరిగి ప్రభుత్వానికి భూమి దక్కుతుందా.? అని ప్రశ్నించారు. ఇదిలా ఉండగా మరో కార్పొరేట్ దిగ్గజం టిసిఎస్ కు ఎకరా కేవలం 99 పైసలకు లీజుకు ఇచ్చేందుకు మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ నిస్సిగ్గుగా ఆమోదం తెలపడం సిగ్గుచేటు అన్నారు. అటు శాసనసభ, ఇటు శాసన మండలి కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేసేందుకు వేదికలయినట్లు విమర్శించారు. ప్రతిపక్షం గుర్తించినా అడ్డుకోదని, చర్చించడానికి పిడిఎఫ్‌గా పరిమితులు విధించడం, లైవ్ రిలే చేయకపోవడం వంటి పరిణామాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. సభల్లో ప్రజల పక్షాన చర్చించే బలం చేకూరాలంటే రాజకీయ పోరాటం తప్పదని ఆ దిశగా ప్రతి ఒక్కరూ చైతన్యమై పాలకులను గద్దె దించే దిశగా అడుగులు వేయాలన్నారు. ప్రజల పక్షాన వాణిని వినిపించే ప్రజరంజక పాలనకు ఉద్యమం చేపట్టాలని పిలుపునిచ్చారు.

సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమా మహేశ్వరరావు కార్యకలాపాల నివేదిక ప్రవేశ పెట్టగా, కార్యదర్శి బి ముత్యాలరావు సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. సంఘ రాష్ట్ర అధ్యక్షులు కె నాగ భూషణం, ఉపాధ్యక్షులు టి నూకరాజు, కె సామ్రాజ్యం, ధనాల వెంకటరావు, టి వజ్రమ్మ, టి తిరుపతమ్మ అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. మహాసభల సూచనగా సంఘరాష్ట్ర అధ్యక్షులు కె నాగ భూషణం మహాసభ ప్రాంగణంలో జెండా ఎగురవేయగా, సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచురి చిత్రపటానికి ఎంఎల్‌సి బి.గోపిమూర్తి, సంఘ నాయకులు డేవిడ్ చిత్రపటానికి సిహెచ్. నరసింగరావు, బి.లక్ష్మిదేవీ చిత్రపటానికి సామ్రాజ్యమ్మ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ప్రాంగణంలో వైద్య సేవలు..

మహాసభల సందర్భంగా హాజరైన ప్రతినిధులకు వైద్య సేవలు అందించేందుకు నగరంలోని అర్బన్ హెల్త్ సెంటర్ ఆరోగ్య పర్యవేక్షకులు పి.రమాదేవి నేతృత్వంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. షుగరు, బీపీ ఇతర ఆరోగ్య సమస్యలకు వైద్య బందం సేవలు అందజేశారు. కాగా రాత్రి మెడికల్ రిప్రజంటేటివ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం విశేషం. మహాసభలకు రాష్ట్ర నలుమూలల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు.


బిర్సా ముండాకు నివాళులర్పిస్తున్న నాయకులు

పోరాటాలతోనే హక్కుల సాధన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

గిరిజన ఉద్యోగుల న్యాయమైన హక్కుల సాధనకు పోరాటాలు చేయాల్సిన సమయం ఆసన్నమైందని అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా సీనియర్ నాయకులు డాక్టర్ బి.బాలాజీ నాయక్ తెలిపారు .ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని బాలాజీ నర్సింగ్ హెూమ్ లో అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం ప్రకాశం జిల్లా సర్వసభ్య సమావేశం శనివారం జరిగింది. తొలుత గిరిజన పోరాట నాయకులు కీర్తిశేషులు బిర్సా ముండా 150 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశానికి అధ్యక్షత వహించిన డాక్టర్ బాలాజీ నాయక్ మాట్లాడుతూ గిరిజన పోరాట నాయకుడు బిర్సా ముండా ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో సంఘ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ ఎం సి హిచ్ బాలాజీ నాయక్ డాక్టర్ లక్ష్మానాయక్, జె.ప్రసాద్, జాతీయ నాయకులు డాక్టర్ బి బాలాజీ నాయక్, కే రాజారావు, సంఘ ప్రతినిధులు ఐ శ్రీను నాయక్ , ఏ కుమారి, ఆర్ .శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రతతో

ఆరోగ్యకరమైన జీవనం: కలెక్టర్

ప్రజాశక్తి-సంతనూతలపాడు

ప్రతి ఒక్కరూ శుభ్రతను పాటిస్తూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే ఆరోగ్యంతో పాటు ఆత్మ గౌరవంతో జీవనం సాగించవచ్చని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పేర్కొన్నారు. శనివారం మండలంలోని మద్దులూరు గ్రామ పంచాయతీలో జరిగిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, స్థానిక శాసనసభ్యులు బి ఎన్ విజయకుమార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ ప్రతి నెలా మూడవ శనివారం జిల్లా వ్యాప్తంగా స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా మండలంలోని మద్దులూరు గ్రామంలో నిర్వహిస్తున్న స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు స్థానిక శాసన సభ్యులు, అధికారులతో కలిసి వచ్చినట్లు తెలిపారు. ప్రజల్లో శుభ్రత గురించి అవగాహన కల్పించడంతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడమే ఈ కార్యక్రమం ముఖ్యఉద్దేశ్యమన్నారు. ఒక వ్యక్తి పరిశుభ్రంగా ఉంటే వారి కుటుంబం పరిశుభ్రంగా ఉంటుందని, తద్వారా సమాజమంతా పరిశుభ్రంగా, ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. శాసనసభ్యులు బిఎన్ విజయకుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శుభ్రత పాటించడం చాలా ముఖ్యమన్నారు. అనంతరం పారిశుధ్య కార్మికులను శాలువా కప్పి సన్మానించారు. తొలుత జిల్లా కలెక్టర్, శాసన సభ్యులతో కలసి మద్దులూరు ఎస్. సి కాలనీని సందర్శించి కాలనీ ప్రజలతో మాట్లాడి, వ్యక్తిగత పరిశుభ్రత, రోజు వారీ క్లాప్ మిత్రాలకు తడి, పొడి చెత్త వేరు చేసి ఇవ్వడం గురించి, చెత్త నిర్వహణ, తాగు నీటి వినియోగం, మరుగుదొడ్ల వినియోగం వంటి అంశాలపై స్వయంగా అడిగి తెలుసుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి చేతుల శుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఒంగోలు ఆర్డీవో లక్ష్మిప్రసన్న, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విజయజ్యోతి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, మెప్మా పిడి శ్రీహరి, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


గ్రామస్తులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు, ఎమ్మెల్యే విజయ్‌కుమార్

ఆశల పల్లకిలో పెట్టుబడులు

పెట్టుబడులూ..పెట్టుబడులూ...ఇప్పుడు పాలకపక్ష నేతల నోట ఇదేమాట వినిపిస్తోంది. ఇక సిఎం చంద్రబాబునాయుడు నిత్యం ఇదే బాటలో ఉన్నారు. ఎక్కడ ఏ మీటింగు పెట్టినా ఇదే ప్రధాన ఎజండాగా ఉంటోంది. పెట్టుబడుల కోసం ఇంతగా ఎందుకు తపించాల్సి వచ్చిందో కూడా అంతుచిక్కడం లేదు. ఉన్న సహజవనరులను కార్పోరేట్లకు అప్పగించాక వాటిపై వస్తోన్న ఆదాయం మొత్తం వారికే చెందుతోంది. వాళ్లు మిగల్చగా పన్నుల రూపంలో చాలా తక్కువ మొత్తంలోనే ఖజానాకు చేరుతోంది. ఇలాంటి విధానాలు అవలంభిస్తూ ప్రవేటు కంపెనీల కోసం ఎదురుతెన్నులు తప్పడం లేదు. తాజాగా గ్రానైట్ రాయల్టీ వసూళ్ళు ప్రవేటు కంపెనీకు అప్పగించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అదనంగా వసూళ్లు చేస్తున్నారు. ఇప్పటి వరకూ గ్రానైట్ పాలిషింగు ఫ్యాక్టరీల్లో ఒక బ్లేడుకు రూ.25 వేలు వరకూ కడుతున్నారు. దాన్ని ఇపుడు రూ.35వేలకు పెంచారు. మరో పది వేలు అదనంగా కలిపి ఇవ్వాల్సి నపరిస్థితి వచ్చింది. నెలరోజులుగా ఫ్యాక్టరీల యజమానులు గగ్గోలుపెడుతున్నారు. ఇపుడు అదనంగా కోట్లాది రూపాయల భారం పడుతోంది.ఈ విదానాల వల్ల ఎవరైనా ఫ్యాక్టరీలు పెడతారా? పెట్టుబడులు పెడతారా? ఇవేనా వారికి ఇచ్చే ప్రోత్సాహకాలు అనేది ఆలోచించాలి. ఇక పీసీపల్లి మండలం లింగన్నపాలెం వద్ద ఎంఎస్‌ఎంఈ పార్కును సిఎం చంద్రబాబు ప్రారంభించారు. అక్కడ సభలోనూ అంతా పెట్టుబడులపైనే ఆయన ఉపన్యాసం సాగింది. వాస్తవానికి ఈ పార్కుకు సమీపంలోనే పదిహేనేళ్ల క్రితం పెద్ద పార్కును ఏర్పాటు చేశారు. అక్కడ ఇంత వరకూ ఒక్కటంటే ఒక్కటీ పరిశ్రమ రాలేదు. ఇపుడు మళ్లీ మరో పార్కు వేశారు. ఇవన్నీ ఎందుకు? ప్రచారాలకోసమా?అనేదీ ఆలోచించాలి.ఇటీవల ఇదే ప్రాంతంలో రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేయాలని నిర్ణయించిన బయోఇంధనం ప్లాంటుకు మంత్రి లోకేష్ శంకుస్థాపన చేశారు. దాని పనులు ముందుకు సాగడంలేదు. ఏ పరిశ్రమల పార్కులోనూ పరిశ్రమలు లేవు. దొనకొండ వద్ద కూడా ప్లాట్లు వేశారు. ఇక్కడా ఒక్క పరిశ్రమ కూడా రాలేదు. ఈ పాటికే ఉన్నవి అనేక కారణాల రీత్యా సంక్షోభంలో పడగా.. కొత్తగా చేపట్టాలని భావిస్తున్న చోట్ల ఎవరూ ముందుకు రావడం లేదు. వాన్‌పిక్ కోసం సేకరించిన భూములు ఖాళీగానే ఉన్నాయి. జిల్లాలో ఈ రూపంలో సుమారు 30 వేల ఎకరాలు భూములు నిరుపయోగంగానే పెట్టారు. పరిశ్రమలు, పెట్టుబడులు ఎండమావిగానే ఉన్నాయి. ఉపాధికల్పన పెద్ద భూతంగానే కనిపిస్తోంది. పెట్టుబడులపై ఆశలు తప్ప ఆచరణలో రావడంలేదు. భూములు కట్టబెడుతున్నారే తప్ప పరిశ్రమలు కనిపించడం లేదు. కారణాలు అన్వేషించాలి. ఆచరణ చూపాలి. మాటలతోనే ఏళు గడిచాయి. ఇప్పటికైనా వాటిపై దృష్టి సారించాలి. విశాఖలో జరిగిన సదస్సులోనూ అక్కడ జరిగిన ఒప్పందాల్లోనూ ఏ పారిశ్రామికవేత్తగానీ, కంపెనీలుగానీ, సంస్థలు గానీ జిల్లావైపు కన్నెత్తి చూసిన దాఖలాలు కనిపించడం లేదు.



వెలుగొండ ప్రాజెక్టు జపం ఇపుడు మొదలైంది. ఇప్పటి వరకూ అంటే ఏడాదిన్నర వరకూ దాన్ని పట్టించుకోలేదు. ఏడాదిలో పూర్తిచేసి ప్రారంభిస్తామని చెప్పిన మంత్రులు తర్వాత వదిలేశారు. ఇటీవల సిఎం చంద్రబాబు రెండు సార్లు జిల్లాలో పర్యటించారు. దర్శి, పీసీపల్లి సభల్లోనూ వచ్చే జూన్‌నాటికి వెలుగొండనీటిని ఇస్తామని ప్రకటించారు. గడువు సమీపిస్తోంది. జరగాల్సిన పనులు చాలా ఉన్నాయి. తుఫానుకు సొరంగాల్లోకి నీళ్లు చేరాయి. పనులు ఆగిపోయాయి. ఇప్పుడెలా అనే ఆందోళన మొదలైంది. ఎందుకంటే పనులు జరగకపోతే నీరివ్వడం సాధ్యం కాదు. ఈ పనుల కంటే నిర్వాసితులకు పరిహారాలు, గ్రామాల తరలింపు వంటివీ పెండింగులోనే ఉన్నాయి. జరగాల్సినవి చాలా ఉన్నాయి. మరో వైపు చెప్పిన గడువు సమీపిస్తోంది. ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు ఈ వారంలోనే రెండు సార్లు వెలుగొండ ప్రాజెక్టును సందర్శించారు. అధికారులు, కాంట్రాక్టర్లు ఇప్పుడు కుస్తీలు పడుతున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే దీన్ని ప్రాధాన్యతజాబితాలో పెట్టి నిధులు ఇచ్చి వేగంగా పనులు చేపడితే ఇప్పటికి పూర్తయ్యే అవకాశం ఉండేది. అలా పనులు చేపట్టలేదు. నిధులూ అంతంతమాత్రంగానే కేటాయిస్తున్నారు. ఇపుడు గడువు కోసం హడావుడి చేస్తున్నారు.

మొంథా తుపానుకు భారీ నష్టం జరిగింది. ఇపుడు దాన్నుంచి బయటపడేందుకు చేపట్టాల్సిన పనులు ఏమీ ముందుకు సాగడం లేదు. నిధుల్లేక ఏ పనులు చేపట్టలేదు. రోడ్లపై పడ్డగుంటలు కూడా పూడ్చలేని పరిస్థితి నెలకొంది. మరోవైపు వరదల్లో బాగా పనిచేశారంటూ అధికారులకు ప్రశంశాపత్రాలు ఇవ్వడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. ఎమ్మెల్యేలను సిఎం చంద్రబాబు సన్మానించారు. వన్నీ బాగానే ఉన్నాయి.సహాయకచర్యలు ఏవీ? వాటికి నిధులేవి? అన్నదే ఇపుడు ఆలోచించాలి. నిధుల్లేక ఒక్క పని కూడా ముందుకు సాగడంలేదు. రోడ్ల అస్థవ్యస్థంగా మారాయి. లోతట్టు ప్రాంతాల్లో ముంపు చుట్టుముట్టింది.తాత్కాలిక చర్యలకు కూడా నిధుల్లేక అధికారులు ఏంచేయాలో తెలియక మౌనంగా ఉన్నారు.ఇక కేంద్ర బృందం మొక్కుబడి పర్యటన చేసింది. నష్టాలపై నివేదికలు కింద నుంచి పైకి వెళుతున్నాయి. అన్నీ కాగితాలపైనే ఉన్నాయి. నష్టపోయిన రైతులను ఎలా ఆదుకుంటామనేదీ స్పష్టతలేదు.

మార్కాపురంజిల్లా ఏర్పాటుపై మొన్న మంత్రివర్గ సమావేశంలో ఎజండా వస్తుందని భావించినాకనీసం చర్చ కూడాలేకపోవడంతో అనుమానాలకు తావిచ్చింది. మళ్లీ మార్కాపురంలో జిల్లాసాధన సమితి సమావేశం జరిగింది. జిల్లాను వెంటనే ఏర్పాటు చేయకపోతే ఆందోళనతప్పదని హెచ్చరించారు. జిల్లా ఏర్పాటు డిశంబరులోపు జరుగుతుందని మంత్రులు స్పష్టంగా చెబుతున్నారు. అయితే దానిపై ఒకడుగుముందుకు రెండడుగులు వెనక్కు పడుతున్నాయి.దీంతో తెరచాటున ఏదో జరుగుతుందనే చర్చ నడుస్తోంది.అందుకే మళ్లీ ఉద్యమం, హెచ్చరికలు భవిష్యత్ ఎజండాలుగా బయటకు వచ్చాయి.